## శ్రీ కోదండ రామస్వామికి

# స్నపన తిరుమంజన సేవలు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం ఉదయం టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులకు స్నపన తిరు మంజన సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులకు చందనం సమర్పించి వట్టివేరు, జాపత్రి, కుంకుమ పువ్వు, జాజికాయ, పన్నీరు తదితర సుగంధ మిశ్రమాలతో శ్రీ సూక్త పురుష సూక్త ,విష్ణు సూక్త ప్రకారంగా శుద్ధోదకాలతో వేదమంత్ర పఠనం గావిస్తూ పాలు,పెరుగు,నెయ్యి, తేనె, చక్కెరతో పంచామృత అభిషేకాలు నిర్వహించడం జరిగింది. భాజా భజంత్రీల మధ్య ఈ కార్యక్రమము కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ నటేష్ బాబు, సూపర్నెం సూపర్నెంట్ హనుమంతయ్య, ఇన్స్పెక్టర్ నవీన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.


17

సత్య దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

19 శుక్రవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08




# ఓటమి ఎరుగని ధీరుడు ..!

### రాయచోటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా
### వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం
### 5వసారి ఎన్నికల్లో గెలిపించండి
### ప్రతి ఎన్నికల్లోనూ అర్జునుడిలా విజయం

ప్రతి ఎన్నికల్లో అర్జునుడిలా విజయం సాధిస్తూ రాయచోటి ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారు మన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి. వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి 5వ సారి విజయం సాధించేందుకు రాత్రింబవళ్లు ప్రతి కార్యకర్తను, ప్రతి గడపను తొక్కుతూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రాయచోటిలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రసు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ప్రచారం చేస్తున్నారు. ఏ మండలానికి వెళ్లినా, ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు, కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు. మొత్తం మీద ఓటమి ఎరుగని మగధీరుడిలా ఎన్నికల రణక్షేత్రంలో ముందుకు దూసుకొని పోతున్నారు మన శ్రీకాంతుడు...

6 లో

## బద్వేలులో ఐదు కోట్లు విలువచేసే బంగారం వెండి నగలు స్వాధీనం

### బద్వేలు రూరల్ పోలీస్ సిఐ విక్రమ సింహ



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపవరం మండలం బద్వేలు నెల్లూరు జాతీయ రహదారి పి.పికుంట చెక్ పోస్టు వద్ద గురువారం ఐదు కోట్ల రూపాయల విలువచేసే బంగారం వెండి నగలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ విక్రమ సింహ తెలిపారు. గురువారం ఉదయం పి.పి.కుంట చెక్ పోస్ట్ వద్ద సాధారణ ఎన్నికల సందర్భంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా సీక్వెల్ గ్లోబల్ ప్రీసియస్ లాజిస్టిక్స్ కంపెనీకి చెందిన బొలెరో వాహనమును నిలిపి తనిఖీ చేయగా అందులో బంగారు, వెండి వస్తువులను సుమారు 29 కేజీలను కనుగొనడం జరిగింది సాధారణ ఎన్నికల సందర్భంగా అధిక మొత్తంలో బంగారు మరియు వెండి ఆభరణాలను రవాణా చేస్తున్న కారణంగాను మరియు సమర్పించిన బిల్స్, ఇతర పత్రాలు సరైనవి అవునా కాదా అని నిర్ధారించకొని తదుపరి చర్య గురించి ఆభరణాలను అన్నిటినీ ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసి ఆదాయ పన్ను జీఎస్టీ అధికారులకు స్వాధీనపరిచినట్లు సీఐ తెలిపారు.తనిఖీల్లో బద్వేలు రూరల్ ఎస్సై రవికుమార్ హెడ్ కానిస్టేబుల్ యాదవ్ కానిస్టేబుల్ సిద్ధారెడ్డి వ్యవసాయ అధికారి కరీం హెచ్.సి. లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# కష్టపడ్డ వారిని మర్చిపోను

### పొత్తులో భాగంగా న్యాయం చేయలేకపోయా - రాష్ట్రస్థాయిలో మీ సేవలు అవసరం
### మీ భవిష్యత్తుకు నాది గ్యారెంటీ - పంతగానికి చంద్రబాబు హామీ



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: టిడిపి పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారిని మరచిపోనని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్‌కు టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. గురువారం చంద్రబాబును కలిసిన పంతగానితో పలు విషయాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి పంతగాని చేసిన కృషిని రాష్ట్రస్థాయిలోని ప్రతి నాయకుడికి తెలుసని, పొత్తులో భాగంగా న్యాయం చేయలేకపోయానని, భవిష్యత్తులో మాత్రం తప్పనిసరిగా న్యాయం చేస్తానని, ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి గెలుపు చాలా కీలకమని, కాబట్టి కూటమి గెలుపుకు కష్టపడి పని చేసే పంతగాని లాంటి నాయకులు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని చంద్రబాబు పంతగానికి భరోసా ఇచ్చారు. టిడిపి పార్టీ కార్యకర్తల కష్టముతో నిర్మించుకున్నదని, అయితే కొన్ని సమయాలలో త్యాగాలు చేయక తప్పదని, పార్టీ కోసం త్యాగం చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని, అలాగే పార్టీ గెలుపుకు కూడా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ భేటీ పై పంతగాని స్పందిస్తూ చంద్రబాబు ఆదేశాలే శిరోధార్యం అని, ఆయన ఎలా చెబితే అలా నడుచుకునేందుకు తాము సిద్ధమని, తాను టిడిపి సామాన్య కార్యకర్త నుండి నేడు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాను అంటే అది టిడిపితోనే సాధ్యమైందని, చంద్రబాబు ఆదేశాల ప్రకారం టిడిపి గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, కరుడుగట్టిన టిడిపి వాదిగా వైసీపీ పార్టీనీ గద్దె దించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలియజేశారు. రైల్వే కోడూరు టిడిపి టికెట్ ఆశించిన మాట వాస్తవమేనని, అనేక సంవత్సరాలుగా గ్రామస్థాయిలో నుండి సమస్యలపై పోరాటం చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని, అయితే అధినేత నిర్ణయాల ప్రకారం పొత్తుధర్మం పాటించాలి కాబట్టి పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థికి సంపూర్ణ మద్దతు అందిస్తానని ఆయన తెలియజేశారు.

## ఒంటిమిట్టలో కవులకు ఘన సన్మానం



రాజంపేట, మేజర్ న్యూస్ ఆంధ్ర భద్రాద్రిగా పేరొందిన ఒంటిమిట్ట రామాలయంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజయిన గురువారం సాయంత్రం జరిగిన కవి సమ్మేళనంలో అన్నమయ్య జిల్లాకు చెందిన కవులు అవధాని లోకా జగన్నాధ శాస్త్రి, విద్వాన్ కొత్త నరసింహులు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మచార్యులు గంగనపల్లి వెంకటరమణులు పాల్గొని కవిత్వాన్ని వినిపించి ఘన సన్మానం అందుకున్నారు. లోకా జగన్నాథ శాస్త్రి రామాయణం లోని సుందరకాండను, విద్వాన్ కొత్త నరసింహులు రామాయణం రామా రాజ్యంపై, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు మొల్ల రామాయణం లోని హనుమత్ సందేశాన్ని గురించి వినిపించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు దాస సాహిత్య ప్రాజెక్టు అధికారి ఆనంద తీర్థ ఆచార్యులు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజగోపాల రావు, రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ తదితరులు విచ్చేసి కవులను పుష్పగుచ్ఛము, శ్రీవారి శేష వస్త్రము,

## ఆదరణ షెల్టర్‌లో బెడ్ షీట్లు, దిండ్లు పంపిణి



కడప సిటి మేజర్ న్యూస్: ది మాన్ క్రైండ్ ఫార్మా న్యూ ఢిల్లీ వారిచే ఆదరణ షెల్టర్‌లో దిండ్లు, బేడ్ షీట్లు పంపిణీ చేశారు ఇందులో డాక్టర్ వంశీధర్ రెడ్డి డాక్టర్ వారణాసి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిధులు పాల్గొన్నారు మాట్లాడుతూ వృద్దులు వయసులో వున్నపుడు తమ జీవితం లో ఎన్నో కష్టా లు పడి తమ జీవితాన్ని దారపోసి తమ బిడ్డల జీవితాలను బాగుపరిస్తే ఇప్పుడు వారు తమ తల్లితండ్రులను చూసుకోవటం లేదు, అందరూ బాగుంటే ఇటువంటి వృద్ధ ఆశ్రమాలు ఉండ వని తెలిపారు. ఆదరణ షెల్టర్ నిర్వా హకులు విజయబాబు మాన్ క్రైండ్ ఫార్మా వారు దిండ్లు, బేడీషీట్ అంద చేయటం తమకు సంతోషదా యకమని, కడపలో ప్రముఖ డాక్టర్లు వంశీధర్ రెడ్డి, వారణాసి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిధులుగా రావటం వారి చేతులమీదుగా ఈ కార్యక్రమం నిర్వ హించటం గొప్పవిషయమని తెలిపారు ఈ సందర్భంగా బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్,ఆదరణ షెల్టర్ నిర్వాహకులు సిహెచ్ విజయ బాబు మాట్లాడుతూ మాన్ క్రైండ్ ఫార్మా వారు దిండ్లు, బెడ్ షీట్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ (సిఆర్ ఎస్ ఫౌండ్) ద్వారా అందచేయడం తమకు సంతోష దాయకమని చెప్పారు డాక్టర్లు వంశీధర్ రెడ్డి, వారణాసి ప్రతాప్ రెడ్డి దీనికి ముఖ్య అతిథు లుగా విచ్చేసి వారి చేతులు మీదుగా ఇవ్వడం గొప్ప విషయమన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్ ఎం కె ఆర్ రమేష్ బాబు, ఏరియా మేనేజర్ కె రాజశేఖర్, నగేష్ లోకేష్, సిహెచ్ గంగరాజు మేనేజర్ అనూష, రమణరెడ్డి, భావన, శ్రీహస్య పాల్గొన్నారు

## వైకాపా పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం

- జయహో బీసీ కార్యక్రమంలో అర్.జె.వెంకటేష్ విమర్శలు



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజక వర్గం, నిమ్మ న పల్లి మండలం, వెంగం వారిపల్లి పంచాయతీ, బాలేపల్లి నందు బుధవారం రాత్రి జయ హెూ బీసీ కార్యక్రమం జరిగిం ది. పారిజాత మల్లికార్జున అధ్యక్షతన జరిగిన కార్యక్రమా నికి మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజన్న,మాజీ ఎంపీపీ మేసా రామకృష్ణ, నిమ్మనపల్లి సర్పంచ్ మల్లప్ప,మాజీ సర్పంచులు లక్ష్మన్న, రమణ, రఫీ, రాజంపేట పార్లమెంట్ బీసీ ప్రధాన కార్యదర్శి విజయమ్మ, సుధాకర్, జనసేన పార్టీ అధ్యక్షులు ప్రదీప్, నారాయణ శంకర, శివగంగ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరేంద్రలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజం పేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ జగన్మో హన్ రెడ్డి బీసీలకు అన్యాయం చేశారని, బీసీలకున్న 34 శాతం రిజర్వేషన్లను తగ్గించి అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆత్మగౌరవం లేని బిసి మంత్రులు వైసీపీలో పని చేస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికలలో మదనపల్లి శాసనసభ నియోజక వర్గానికి పోటీ చేస్తున్న షాజహాన్ బాషాను సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. చంద్రబాబును ముఖ్య మంత్రిని చేసుకోవాలని, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ కమలం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## టీడీపీ ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మునిసి పాలిటీ పరిధిలోని గురు వారం ఉదయం ఉడుముల శ్రీరాములు ఆధ్వర్యంలో 40వవార్డు చౌడ మ్మ వీధి, పలు వీదులలో ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిం చడమైనది. స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య సిరివెళ్లి వెంకటసుబ్బయ్య అవ్వారు వెంకట రమణ అంజ నమ్మ ఉడుముల శ్రీరాములు సుబ్బయ్య మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు బోగా బాలవీరయ్య సోమాబాలయ్య గంజికుంట ఆంజనేయులు చెంగా సిద్దయ్య ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్‌రెడ్డి, జనసేన నాయకులు జిలాన్ బిజెపి నాయ కులు నరేంద్ర మోహన్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఇంటింటి ప్రచారం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ నియోజకవర్గం పోరు మామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామంలో ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఇంటింటికి తిరు గు తూ ఎన్నికల ప్రచారం నిర్వ హిం చారు. గత ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గ్రామం లోని ప్రజలకు వివరిస్తూ, అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్సీ ప్రచారాన్ని ముందుకు సాగించారు. ఎమ్మెల్సీకు స్థానిక నాయకులు అడు గడు గునా పూలు చెల్లుతూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడు తూ సుపరిపాలన అందించాలంటే జగనన్నను ఆశీర్వదించాలన్నారు. అవ్వా తాతలకు, వికలాంగులకు, వృద్ధులకు పింఛన్లు ప్రతిగడపకు చేరాలంటే జరగ బోవు ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించి జగనన్న మరలా ముఖ్య మంత్రి చేయాలని పిలుపునిచ్చారు. మే నెల 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధా, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపీపీ రాజశేఖర్, లాయర్ ప్రభాకర్, చిలుకూరి నారా యణ, మాబు, రాళ్లపల్లి నరసింహులు, రుద్రవరం రాము, రవి చంద్రా రెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గురయ్యా, జెకె, ఎంపీ టీసీలు వెంకటేశ్వర్లు, సీతారాం రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరదరాజులరెడ్డి పద్ధతి మార్చుకోవాలి

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఈ పద్ధతి మార్చుకోవా లని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి బలవంతంగా పార్టీలో చేర్చుకోవడం, వ్యాపారుల నుండి బలవంతంగా విరాళాల కోసం డిమాండ్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇకనైనా వరద రాజులరెడ్డి ఇటువంటి చర్యలు మానుకోవాలని సూచించారు. తనపై ఆయన చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు.

**పాతబస్టాండ్‌లో రాచమల్లు ఎన్నికల ప్రచారం..**

కాగా అనంతరం అంజుమన్ కమిటీ మాజీ ప్రెసిడెంట్ బొల్లవరం బాషా తో కలిసి పాతబస్టాండ్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యాపారస్తులు రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేయనున్న తనను, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ కమాల్ బాష, వైసీపీ నాయకులు నూరీ, పాలగిరి ఖాజ, శౌరి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బురద చల్లడం మానుకో రాచమల్లు

### టీడీపీ అభ్యర్థి వరద



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో అడుగడుగునా అక్రమాలు, భూ దందాలు, మట్కా గుట్కా, క్రికెట్ పందాలు ఇలాంటి అవినీతిలో కూరుకు పోయిన ఎమ్మె ల్యే రాచమల్లు నిజాయితీగా రాజకీయాలు నడిపే నాపై బురద చల్లడానికి ప్రయత్నిస్తు న్నాడు, అది రాచమల్లుకు ఎంత మాత్రం మంచిది కాదని ప్రొద్దుటూరు మాజీ శాసన సభ్యులు, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నా రు. గురువారం ఆయన పాతికేయ సమావేశంలో మాట్లాడుతూ తాను వ్యాపా రస్తులను బెదిరించి వసూలు చేసున్నానని చెప్పడం రాచమల్లు దిగ జారుడు తనానికి నిదర్శనం అన్నారు. తాను ఎవరినైనా ప్రత్యక్షంగా గాని, ఫోన్ ద్వారా కానీ డబ్బు అడిగినట్లు నిరూపించ గలిగే సత్తా రాచమల్లుకు ఉందా అన్నారు. తాను తనకు ఓటు వేయమని ప్రజలను అర్తించే స్థితిలో కూడా లేదని అందుకు కారణం ఆయన, ఆయన కుటుంబం చేసిన దౌర్జ న్యాలు అక్రమాలే అన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఓటే యండి జగన్మోహన్ రెడ్డిని చూసి తనకు ఓటెయ్యండి అంటూ ప్రాధాయ పడుతున్నాడే తప్ప ప్రజలతో రాచమల్లు అనే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరెంత ధైర్యం కూడా లేదన్నారు.ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మాను కోవాలని సూచన ఇచ్చారు.

## ప్రత్యేక హెూదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్‌లో ఇంటింటి ప్రచారం లో విజయజ్యోతి బద్వేల్ మున్సి పాలిటీ పోరుమామిళ్ల రోడ్డులోని నాగలచెరువుకట్ట ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి ఇంటిం టి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి. విజయ జ్యోతి ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఒక్కసారి ఎమ్మెల్యేగా విజయజ్యోతిని ఎంపీగా షర్మిలారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ జ్యోతి మాట్లాడుతూ తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు రోజురోజుకు ఆదరించడం ఎక్కువై తు ందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండే తొమ్మిది రకాల పథకాలు తీసుకువస్తామని ఆమె అన్నా రు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హెూదా కల్పిస్తుందన్నారు వికలాం గులకు 6000 రూపాయలు వితంతువులకు వృద్ధాప్యులకు 4000 రూపా యలు ప్రతినెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తుందన్నారు రైతులకు రెండు లక్షల వరకు ఋణమాఫీ ఇండ్లు లేని పేద కుటుంబాలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగు తుందన్నారు. నిరుద్యోగ యువతీ యువ కులకు 1,50, 000 ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతి మహిళకు ఆసరాగా 8500 ఇస్తామని ఇవన్నీ జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మంగీ లాల్, ఎన్నికల ఇంచార్జ్ బానోత్ సుజాత, బద్వేలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అచ్యుతరాజు, సీనియర్ నాయకులు పగడాల నరసింహా రావు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, బండి జకరయ్య, సుధా కరరెడ్డి, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అరవ శ్రీధర్ నామినేషన్ దాఖలు

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గానికి ఉమ్మడి అభ్యర్థిగా ఆరవ శ్రీధర్ నామినేషన్ను శుక్రవారం దాఖలు చేయనున్నట్లు రూపా నంద రెడ్డి తెలిపారు శుక్రవారం మంచి రోజు అయినందున ఉమ్మడి అభ్యర్థిగా నామినేషన్ను వేయనున్నట్లు వారు తెలిపారు ప్రచారంలో కూడా ముందంజలో ఉంటున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని అతిరథ మహారథులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

### తెలుగు యువత అధికార ప్రతినిధిగా సింగన పరశురాం



రాజంపేట మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతి నిధిగా రాజంపేట మండలం, మిట్టమీద పల్లి గ్రామ పంచాయతీ, సింగనవారిపల్లెకు చెందిన సింగన పరశు రాంను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన మీద నమ్మకముతో ఇచ్చిన బాధ్యతలను శక్తి వాంఛన లేకుండా అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తా నన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన అన్నమయ్య జిల్లా రాజం పేట పార్ల మెంటు అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజుకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాలక్ష్మి పథకం మహిళలకు కాంగ్రెస్ వరం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకం మహిళలకు వరప్రసాదిని అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి నెలా రూ.8.333 చొప్పున ఏడాదికి లక్ష రూపా యలు ఆర్థిక సాయం, ఈ విధంగా 5 ఏళ్లలో రూ. 5 లక్షలు అవుతుందన్నారు. దీని ద్వారా మహిళలకు ఆర్థిక స్వాలంబన వస్తుందన్నారు. పేద కుటుంబాలు పేదరికం నుండి బయట పడుతాయన్నారు.

**నవరత్నాలు కాదు.. నవమోసాలు**

జగన్ పాలనలో నవరత్నాలు నవమోసాలుగా తయారైనట్లు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. రైతు భరోసా కింద రైతు కుటుంబానికి రూ. 12,500 లని చెప్పి, రూ. 5 వేలు కోత పెట్టిందన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాలు రైతు నిరాశ కేంద్రాలయ్యాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ, జలయజ్ఞం మూలన పడిందని, 25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతామని చెప్పి, 25 వేల ఇళ్లు కూడా నిర్మించలేదన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ పథకాలు అమలు కాలేదన్నారు. మద్యనిషేధం అని చెప్పి మద్యపాన నిషే కొనసాగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించి, హస్తం గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## తెదేపా ఇంటింటి ప్రచారం



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మేజర్ పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లె గ్రామంలో పుట్టా వెంకటస్వామి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెదేపా మండల సమన్వయకర్త పుట్టా వెంకట స్వామియాదవ్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో టీడీపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వ హించారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు టీడీపి సైకిల్ గుర్తుపై వేసి మైదుకూరు నియోజకవర్గంను అభివృద్ధి చేకుందామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి. సిద్ధారం ఖదిరుల్ల, ఎంపిటీసీ భాస్కర్ రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి,అర్షద్, గంగవరం కిషోర్ రెడ్డి, వీరయ్య, జలీల్, హబీబ్, జాఫర్, కేకే బ్రదర్స్ టీడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామనవమి వేడుకల్లో అపశృతి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల నియోజక వర్గంలోని వేంపల్లి మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి పండుగ రోజు అపశృతి చోటు చేసుకున్న సంఘటన ఆల స్యంగా వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే శ్రీరామనవమి పండుగ రోజు శ్రీరాముల వారిని గ్రామ స్తులు గ్రామోత్సవం నిర్వహిస్తుండగా గురువారం తెల్లవారుజామున సుమారు 4.30 నిమిషాల సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి పుల్లయ్య గారి చంద్రఓబుల రెడ్డి మృతి చెందగా మరి కొంతమందికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడ్డ బాధిత కుటుంబాలను ఎంపీ అవినాష్ రెడ్డి కలిసి పరామర్శించారు. ప్రమాద బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని అవినాష్ రెడ్డి భరోసా ఇచ్చారు అలాగే ఈసీ దినేష్ కుమార్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డిలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

## టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించండి



సింహాద్రిపురం. మేజర్ న్యూస్: పులివెందుల నియోజక వర్గం సింహాద్రిపురం మండలం లోని పైడిపాలెం, నంద్యాలపల్లె, చవ్వారిపల్లె గ్రామాల్లో గురు వారం ఉదయం టీడీపి నాయ కులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివెందుల టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) సోదరులు మారెడ్డి జోగిరెడ్డి, మారెడ్డి జయ భరత్ రెడ్డి, బీటెక్ రవి కుమారుడు మారెడ్డి రామ్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పులివెందుల ఎమ్మెల్యేగా బీటెక్ రవి ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ వాసులు టీడీపీలోకి చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ నియోజకవర్గ కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానందనగర్ నందు టిడిపి యువ నాయకులు బత్తల సుమంత్, లారీ గంగాధర్ ల ఆధ్వర్యంలో టిడిపిలోకి నూతన చేరికలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ శివచంద్ర రెడ్డి వివేకానంద కాలనీలోని పలువురిని టిడిపిలోకి కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ ఎంపీటీసీ తిప్పిరెడ్డిపల్లె నడిపి దస్తగిరి ఆయన అనుచరులు పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నంద్యాల రాఘవరెడ్డి, సర్పంచ్ కొనిరెడ్డి పార్టీలో చేరే వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్నది అటు నియోజక వర్గంలోనూ ఇటు రాష్ట్రంలోనూ టిడిపి ప్రభుత్వమేనని, సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, విజన్ గల నాయకుడు చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అవినీతి పాలన అంతమవుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బద్వేల్ వాసు, చిలకల కృష్ణారెడ్డి, వెల్లాల భాస్కర్, సాకం నాగేశ్వర్ రెడ్డి, నంగనూరు పల్లె నగేష్, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్, మునీర్ తదితరులు పాల్గొనగా, పార్టీలో చేరిన వారిలో జింక రమణమూర్తి, చిన్న దస్తగిరి, కిషోర్, మునయ్య, కె రాజా, రాము, చిన్నగిరి, చిన్నప్ప, లక్ష్మణ్, చిన్న దస్తగిరి, శీను, సుధాకర్, బషీర్, నారాయణ ఆచారి, బాలచంద్ర, సునీల్, తదితరులు ఉన్నారు.

## ప్రజాసేవే పరమావధిగా ముక్కా వారి కుటుంబం



అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం జిల్లా రాజకీయాలలో హాట్ టాపిక్ గా కొనసాగుతున్న కోడూరు నియోజక వర్గము మొత్తం కూడా ఉమ్మడి అభ్యర్థి అయిన జనసేన శ్రీధర్ గెలుపు తమ భుజస్కాంతాలపై వేసుకుని కుటుంబం మొత్తం సుడిగాలి పర్యటనలు చేస్తూ రాజకీయాలనేకి తమ ఇంకా ఎక్కువ సేవ చేయదానికి వచ్చామని అందరికీ తమను ఆశీర్వదించాలని వారు కోరుచున్నారు పార్టీ నాయకులను చేర్పించు కోవడంలోనూ సమన్వయ పరచు కోవడం లోనూ ఒక్క రూపానంద రెడ్డి దూకుడుగా వెళుతూ ఉంటే గడపగడపకు వెళ్లి పార్టీ సూపర్ సెక్స్ కార్యక్రమాలను ముక్కారూపానంద రెడ్డి కోడలు ముక్కారూపం రెడ్డి సతీమణి ఇద్దరూ ఎండలో కూడా సైతం లెక్కచేయకుండా పార్టీ అభ్యర్థి ప్రచారం కోసం విస్తృతంగా గడపగడపకు తిరుగుచున్నారు రాయలసీమలోని రెండు నియోజకవర్గాలు మాత్రమే జనసేనకు కేటాయిస్తే కోదూరు కూడా ఒకటి అయినందువలన కోడూరు ఎలాగైనా సరే గెలిపించు కుని పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇవ్వడమే కాకుండా రాజకీయాలలో భారీ స్థాయిలో సేవ చేయదలుజమని వారు తెలియజేశారుకెవిఆర్ పురం గ్రామంలో టిడిపి రైల్వే కోడూరు ఇంచార్జ్ రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వర లక్ష్మి ఇంటింటికి తిరిగి గ్లాస్ గుర్తుపై ఒక ఓటు మరో ఓటు కమలం గుర్తుపై వేసి వేయించి గెలిపించాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి బాబు సుబ్రహ్మణ్యం యాదవ్ జనసేన నాయకులు మాదాల నరసింహ కంచర్ల సుధీర్ రెడ్డి కొత్తూరు ఈశ్వరయ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాజంపేట అభివృద్ధి అమరన్నతోనే సాధ్యం

### మైనార్టీ విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శి సయ్యద్ గౌస్ బాషా



రాజంపేట మేజర్ న్యూస్ : ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కోసం అహర్ని శలు పరితపించే నాయకుడు, నియోజకవర్గ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వైయస్సార్సీపి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శి, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ గౌస్ బాషా అన్నారు. గురువారం వైఎస్ఆర్సిపి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ కార్య క్రమానికి శ్రీకారం చుట్టిన ఆకే పాటి అమర్నాథ్ రెడ్డికి తన అనుచరు లతో, ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి తన మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట అభివృద్ధి వైయస్సార్సీపి ప్రభుత్వంతోనే సాధ్యమవు తుం దన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పెద్దపీట వేశారన్నారు. నియోజక వర్గ ప్రజలకు గత 30 సంవత్సరాల నుండి నిత్యం అందుబాటులో ఉంటున్న ఆకేపాటి అమరన్న గెలుపు కోసం ముస్లిం మైనార్టీ నాయకులు ఏకతాటిపైకి వచ్చి సైనికులుగా పనిచేస్తామన్నారు. మొదటి నుండి వైయస్ కుటుంబానికి వీర విధేయుడుగా ఉన్న అమర్ అన్న కోసం మేము సైతం అన్నారు. సయ్యద్ గౌస్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని అమరన్నపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.రానున్న ఎన్నిక ల్లో రాష్ట్రంలో మరోసారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. కార్యక్రమంలో ఊటుకూరు ఎంపీటీసీ నాగా చంద్రశేఖర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు ముజఫర్ అహ్మద్,న్యామతుల్లా,ఎస్ఎండి కరీం,మోషన్ ఖాన్,మౌలానా, చాన్ బాషా, మహమ్మద్ అలీ, నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

### మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



గాలివీడు ,మేజర్ న్యూస్ రాష్ట్రంలో అరాచక పాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆయన గురువారం మండలంలోని బో రెడ్డి గారి పల్లి పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో అరాచక పాలన తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేసే వారని తెలిపారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వం లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. రాయచోటి నియోజక వర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆపద్దాలతోని నాలుగు సంవత్సరాలు గడిపారని ధ్వజమెత్తారు. ఏ గ్రామానికి వెళ్లిన మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఆస్తులను కూడబెట్టుకున్నారే గాని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎలాంటి శ్రద్ధ చూపలేదని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో నెలకొన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

**30 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక**

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో బోరెడ్డిగారి పల్లికి చెందిన మాజీ సర్పంచ్ మహమ్మద్రఫీతో పాటు 30 కుటుంబాలు వైసీపీలో నుంచి టిడిపి లోకి చేరారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసుకోండి

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్న మండి మండలంలోని 13 గ్రామ పంచాయతీల గల ఓటర్లు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చిన్నమండెం ఎస్సై రమేష్బాబు గ్రామాలలో సమావేశాలు జరిపి గ్రామస్తులకు తెలిపారు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా 13వ తేదీ జరుగుతున్న అసెంబ్లీ పార్లమెంటు కు సంబంధించిన ఓట్లు గ్రామాలలో సమస్యలు రాకుండా అల్లర్లు చేసుకోకుండా శాంతి యుతం గా తమ ఓట్లు వినియోగించుకోవాలని ఆయన అన్నారు గ్రామాలలో అల్లర్ల చేసుకున్నచో కేసులు కఠినమైన చర్యలు ఉంటాయని అలాంటివి లేకుండా ప్రశాంతంగా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటును వేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేణుగానాలంకారంలో శ్రీరామచంద్రుడు చిద్విలాసం

## గ్రామోత్సవాల్లో పాల్గొన్న భక్తులు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం ఉదయం టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేణు గానాలంకారంలో శ్రీ కోదండరామ స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కోదండరామస్వామిని నూతన వస్త్రాలతో, వివిధ రకాల కనక, భూషణ పుష్పమాలికలతో వేణుగానాలంకారంలో తీర్చిదిద్ది పల్లకిపై ఆసీనులను గావించి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో భజనలు, కోలాటాలు, కేరళ నృత్య ప్రదర్శనలు, కేరళ భజంత్రీలు ప్రత్యేకంగా భక్తులను ఆకర్షితులను చేశాయి. ఈ కార్యక్రమము కన్నుల పండుగగా సాగింది. పుర ప్రజలు భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవంలో పాల్గొని కోదండరామస్వామికి మంగళ హారతులతో నీరాజనం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ నటేష్ బాబు, సూపరిన్‌టెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ అరాచక పాలన అంతం కావాలి

## డాక్టర్ మారెడ్డి సాహితీ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ఆ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరుని కుమార్తెలు డాక్టర్ మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘనా రెడ్డి, రవితేజ రెడ్డిలు పులివెందుల పట్టణంలోని ఎస్.బి.ఐ కాలనీ, హెచ్.పి గ్యాస్, నారాయణ కాలేజ్ ఏరియాలనందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో పులివెందుల ఎమ్మెల్యేగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి)ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరారు. వైసీపీ అరాచక పాలన వల్ల రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ అరాచక పాలన అంతమై రాష్ట్రం సంక్షేమం దిశగా అడుగులు వేయాలంటే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు, నల్లగారి భాస్కర్ రెడ్డి మహబూబ్ బాషా, ఖాసీం వల్లి, లక్ష్మీదేవి, రమీజా, పీరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు పార్టీల అభ్యర్థుల నామినేషన్లు దాఖలు








కడప, మేజర్‌న్యూస్: : సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో పలు పార్టీ అభ్యర్థులు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు మొదటి రోజు నామినేషన్ల దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు గురువారం తెలిపారు. కడప పార్లమెంట్ నియోజకవర్గ స్థానాలకుి జిల్లా ఎన్నికల అధికారి, కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి దాఖలు చేసినట్లుల జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు.

మొదటిరోజు నామినేషన్ దాఖలు అభ్యర్థులు..

కడప పార్లమెంటు నియోజకవర్గం (21)

చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి (తెలుగుదేశం పార్టీ)

షేక్ చాన్ బాషా (అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం (124-ఎస్సీ) - నామినేషన్ దాఖలు జరగలేదు.

కడప అసెంబ్లీ నియోజకవర్గం (126)

అవ్వారు మల్లికార్జున - (జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ)

షేక్ మహబూబ్ బాషా - (అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ)

మధురభారతం వెంకట సుధీర్ కుమార్ - (ఇండిపెండెంట్)

పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం (129)- నామినేషన్ దాఖలు జరగలేదు.

కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం (130)లి- నామినేషన్ దాఖలు జరగలేదు.

జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం (131) -

అల్లె ప్రభావతి (ఇండిపెండెంట్)

చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి (బిజెపి)

ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం (132)

కడింటి పెద్దన్న (సమాజ్ వాదీ పార్టీ)

మైదుకురు అసెంబ్లీ నియోజకవర్గం (133)లి -

శెట్టిపల్లి రఘురామి రెడ్డి (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ)

షేక్.మహబూబ్ బాషా (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ)

శ్రీయపురెడ్డి రాజారామిరెడ్డి (అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ)

జిల్లా కేంద్రంలోని కడప పార్లమెంటు తోపాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్ లో అన్ని సదుపాయాలను సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.

# ఆకేపాటి నామినేషన్ దాఖలు



రాజంపేట మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గురువారం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్ రావుకు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ముందుగా పట్టణ శివారులోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథరెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు, వైసిపి నాయకులు గంటా నరహరి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెళ్ల వేణుగోపాల్ రెడ్డి, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి తదితర ముఖ్య నాయకులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండు, ఆర్ ఎస్ రోడ్డు మీదుగా ఆర్ డి ఓ కార్యాలయానికి ర్యాలీగా తరలి వెళ్లారు. కొందరు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అశ్వాలపై స్వారీ చేస్తూ ర్యాలీలో పాల్గొనడం చూపరులను ఆకట్టుకుంది. నామినేషన్ కార్యక్రమానికి వేలాదిమందిగా తరలివచ్చి స్వచ్ఛందంగా పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలకు అమర్నాథ్ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అడుగడుగునా మజ్జిగ, మంచినీటిని అందిస్తూ వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించారు. అంచనాకు నుంచి కార్యక్రమంలో పాల్గొన్న జన సందోహం వలన ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డిఎస్పి చైతన్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే నామినేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడ మల్లిఖార్జున రెడ్డి పాల్గొనకపోవడం వైసీపీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. నామినేషన్ సమర్పించిన అనంతరం అమర్నాథరెడ్డి మాట్లాడుతూ స్థానికుడైన తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని, తనకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

# కొరుముట్ల నామినేషన్ దాఖలు

రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు ఐదోసారి నామినేషన్ దాఖలు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు ఈ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా తనకు రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజల ఆదరణ లభించిందని 5 వ సారి ప్రజలు నాయకులు ఆదరణ చూపించాలని ఆయన అభ్యర్థించారు పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఈ నామినేషన్ను దాఖలు చేస్తున్నానని ఆయన అన్నారు గురువారం మంచి రోజు అయినందున నామినేషన్ దాఖలు చేశానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గంగిరెడ్డి పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివ సాయి, వేమన వర్మ ,ఓ జి శ్రీనివాసుల రెడ్డి, చెవ్వ శ్రీనివాసుల రెడ్డి, మోహన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, సిడి నాగేంద్ర, అంజిరెడ్డి, నాగరాజా, పుష్పలత, కరిముల్లా, మహమ్మద్ బాషా, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు..



# ప్రజలకు జగన్ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది

## - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 3వ వార్డులో కౌన్సిలర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.ఈ ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఏపీ ఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,జేసిఎస్ ఇంచార్జులు అనంత మునిశేఖర్,బావాజాన్,తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమణమ్మ రమేష్,కౌన్సిలర్లు ఎస్.వి.రమణ,లత సుధాకర్, శ్రీనివాసులు, వైకాపా చేనేత విభాగం నాయకులు పురం సహదేవ,సర్పంచ్ సుబ్రహ్మణ్యం,కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు,కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్, నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో సంతోషం నింపడానికి నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు అమలు చేశా రన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చిన ఘనత వైయస్సార్సీపిదేనన్నారు.వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత కరోనా విలయతాండవం చేసినా ప్రజలకు ఇబ్బంది లేకుండా ముఖ్య మంత్రి జగన్ సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థతో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు.ఇంత గొప్ప పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా వార్డులోని మహిళలు నాయకులకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆదిమూర్తి, ఆది రెడ్డి, శంకర్ రెడ్డి, నరసింహులు, ముని, మహేందర్ రెడ్డి,శీను,గంగుల్ రెడ్డి, బాలు వార్డు ప్రజలు,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోరెత్తిన వైసీపీ ఎన్నికల ప్రచారం

## - ప్రజా ప్రతినిధులు,నాయకులకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్నికల సమీపిస్తున్న వేళ వైయస్సార్సీపి ఎన్నికల ప్రచారం జోరందుకుంటోంది.ఇందులో భాగంగా గురువారం 18,19 వార్డులలో వైస్ చైర్మన్ నూర్ అజాం, కౌన్సిలర్ బీఏ ఖాజాల ఆధ్వర్యంలో జరిగిన ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ సతీమణి తస్నీమ్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టిశ్రీనివాసులు రెడ్డి, యువనాయకులు శశాంక్ రెడ్డి, ముబషీర్ అహ్మద్, జెసిఎస్ ఇంచార్జిలు అనంత మునిశేఖర్,బావాజాన్,కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు,కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్,యువనాయకులు ఇర్ఫాన్ తదితరులు హాజరయ్యారు.ముందుగా నాయకులకు గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి, శశాంక్ రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ఆయన ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఆయన పాలన రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయంగా అభివర్ణించారు. సంక్షేమానికి మారుపేరుగా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వైస్ చైర్మన్ నూర్ అజాం, బి.ఏ. ఖాజా మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి వారి అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు.ఇక ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చొరవతో మదనపల్లి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. 18,19 వార్డులో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి అభివృద్ధికి బాటలు వేశామన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను తిరుగులేని మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయం

## ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



గాలివీడు, మేజర్ న్యూస్ రాష్ట్రమంతా మరోసారి వైఎస్ఆర్ సిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,వై.కా.పా.రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన గాలివీడులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయ్యాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయన్నారు. పెద్దూరు వేంకటేశ్వర స్వామి స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు సుదీప్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి,మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగభూషన్ రెడ్డి,మండల మైనారిటీ నాయకులు ఎస్. ఖాదర్ మోహిద్దీన్, మండలములో నీ సర్పంచ్లు, యం.పి.టి.సి.లు, వై.కా.పా. నాయకులు వేణు గోపాల్, సగినమ్ శ్రీనివాసులు,సచివాలయం కన్వీనర్లు నిజాముద్దీన్,సుబ్బారెడ్డి,జిల్లా పార్టీ బి.సి.సెల్ కార్యదర్శి పరశురామ్, సుధాకర్ రెడ్డి,నరసా రెడ్డి,నాగ భూషణ్ నాయుడు, మధుసూదన్‌రెడ్డి, వెంకటాద్రి,బ్రహ్మనంద రెడ్డి,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం కొత్తపేట, శివశంకరా పురం, దర్బార్ పేట, తిప్పిరెడ్డిపల్లె, వెంక ట్రాం పల్లె గ్రామాలలో పుత్తా నరసింహారెడ్డి ఆయన తనయుడు పుత్త చైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని అభ్యర్థిం చారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టబోయే పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వీరికి ఆయా గ్రామాలలో ఘన స్వాగ తం లభించింది. ప్రచార కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గంగిరెడ్డి, పొలతల ఆలయ మాజీ చైర్మన్ లు విశ్వనాథరెడ్డి, కొండారెడ్డి, చలమారెడ్డి, అన్నమయ్య, వడ్లవాండ్లపల్లె నాగమల్లారెడ్డి, పోతు సాంబశివరెడ్డి, పిండం చిన్నారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

# బొజ్జ రోశన్నను గెలిపించండి



కాశినాయన మేజర్ న్యూస్ బద్వేల్ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి బిజెపి ఎమ్మె ల్యే అభ్యర్థి బొజ్జ రోశన్నను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని, భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, కాశినాయన బిజెపి మండల అధ్యక్షుడు బుసిరెడ్డి నారా యణరెడ్డి ప్రజలను కోరారు. గురువారం కాశి నాయన మండలంలోని బాల రాజుపల్లె గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి బిజెపి ,టిడిపి, జనసేన మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి, ఎమ్మెల్యే అభ్యర్థికి కమలం గుర్తుకు, ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఎన్డీఏ కూటమి అయితేనే రాష్ట్రంలో మంచి జరుగుతుందని, లేదంటే రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో బిజెపి కాసిన మండలం ఉపాధ్యక్షుడు బసిరెడ్డి భాస్కర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు పంగ రవీంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, బిజెపి, టిడిపి, జనసేన కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.

# జగన్ గెలుపు...సంక్షేమానికి మలుపు

## ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు మేజర్ న్యూస్: సంక్షేమం అంటే బిక్షంగా భావి స్తూ కంటి తుడుపు చర్యలతో ప్రజలను మోసగించే పాత పాలకులకు భిన్నంగా లబ్ధిదారు లందరికీ తమ తమ వ్యక్తిగత ఖాతాలలో సంక్షేమ నిధులను జమ చేస్తూ కొత్త పరవడికి శ్రీకారం చుట్టిన జగన్‌మోహన్ రెడ్డి గెలుపు ప్రజా సంక్షేమానికి మలుపు అని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు. గురువారం స్థానిక సిద్ధవటం రోడ్డులోని బుల్లెట్ సుబ్బారెడ్డి వీధి, ఎన్జీవో కాలనీ తదితర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభి వృద్ధి పేరుతో కాంట్రాక్టర్లకు దోచిపెట్టె పద్ధతికి స్వస్తి పలికి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన జగన్ పేదల గుండెల్లో ఎప్పుడు నిలిచే ఉంటాడని ఆమె పేర్కొన్నారు అడ చైర్మన్ గురుమోహన్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో జగన్ మోహన్ రెడ్డి డిబిటి పథకం ద్వారా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలను అందజేశారని కొనియా డారు మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోనే కాకుండా శివారు ప్రాంతాలలో చక్కటి సిమెంట్ రోడ్లను నిర్మించి పట్టణానికి శివారు కాలనీలకు అనుసంధానం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీకి ఓటు వేసి ప్రజా స్వామ్య విలువలకు పట్టం కట్టాలనిఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులకు కార్యకర్తలకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు ఎమ్మెల్యేతో పాటు వైసీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యం, కౌన్సిలర్ ఓబుల్ రెడ్డి వైసిపి నాయకుడు ఓబులయ్య 16వ వార్డు ఇంచార్జ్ నిమ్మకాయల గురువిరెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి ...అండగా ఉంటా

## టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



లింగాల. మేజర్ న్యూస్: ఒక్క అవకాశం ఇవ్వండి అన్ని విధాలుగా అండగా ఉంటాను నియోజకవర్గ పరిధి లోని ప్రతి పల్లెను పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. గురు వారం లింగాల మండలం పెద్దకుడాల గ్రామాన్ని బీటెక్ రవి దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి సందర్శించి చిన్న వెంకట రెడ్డి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన తన వంతు సహకారాలను అందిస్తామని బీటెక్ రవి కి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రవీంద్రరెడ్డి, రాఘవరెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా పాలనే వైసీపీ ప్రభుత్వం ధ్యేయం

వేముల. మేజర్ న్యూస్: ప్రజా పాలనే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించి మరోసారి ప్రజాపాలన ను తీసుకు వద్దామని ముఖ్యమంత్రి భామర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి కోరారు. సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని,ప్రజా పాలన కోసం ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించి ఎంఎల్ఏ గా జగన్ మోహన్ రెడ్డికి, ఎంపీ గా అవినాష్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తు కే ఓటు వేయాలని దినేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చింతలజుటూరు గ్రామంలో ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారంను వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివరెడ్డి, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ లింగాల రామలింగారెడ్డి, పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, యువనాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డితో కలిసి చేపట్టారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీ ఓనిపేంట రామచంద్ర రెడ్డి, వై.శ్రీనివాసులు రెడ్డి, చలమారెడ్డి, సుబ్బిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, సురేష్ రెడ్డి, బాలచంద్ర రెడ్డి,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి, ఎంపీటీసీ బాబ్జన్,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,చంద్ర శేకర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి,యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ వర్ర రవీంద్రా రెడ్డి, ఇసి మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్‌కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి, చల్లా సునీల్ కుమార్, రాములయ్య, లక్ష్మన, శ్రీధర్, నారాయణ స్వామి,సర్పంచ్ నాగప్ప, వెంకటరమిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, వంశి, అన్నారెడ్డి బలిరెడ్డి,ప్రేమ్ సాగర్,నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటమెరగని ధీరుడు..!



రాయచోటి, మేజర్ న్యూస్ : ప్రతి ఎన్నికల్లో ఓటమి ఎరగని ధీరుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి. వరసగా రాయచోటి నియోజక వర్గానికి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టి రాయచోటి సమస్యలపై అసెంబ్లీలో పోరాటం చేసి అభివృద్ధి చేసిన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఒక్కసారి కూడా ఓటమిని చవి చూడకుండా విజయ పరంపరలో దూసుకుపోతున్న శ్రీకాంత్ రెడ్డిని మళ్ళీ గెలిపిస్తే రాయచోటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుంది. 1999లో రాజకీయ అరంగ్రేటం చేసిన శ్రీకాంత్ రెడ్డి 2009లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు. అనంతరం 2012లో బై ఎలక్షన్ రావడంలో మళ్లీ రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 2014 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాంత్ రెడ్డి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించారు. అనంతరం 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూడా 4వ సారి శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం 2024లో 5వ సారి ఎమ్మెల్యేగా గెలువదానికి అను నిత్యం ప్రజలను ప్రసన్నం చేసుకుంటూ జగనన్న చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు దుసుకొని పోతున్నారు. రాయచోటి నియోజకవర్గ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి వెంటే నడుస్తూ ముందుకు సాగుతున్నారు. ఏ కార్యకర్తకు ఇబ్బంది కలిగినా నేను న్నానంటూ వారికి ఆపన్న హస్తం భరోసా ఇస్తున్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డిని పలుకరిస్తే రాయచోటి ప్రజలు తనను 5వసారి గెలిపిస్తే రాయచోటి నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా చేసి చూపిస్తానని తెలిపారు. కరువు ప్రాంతమైన రాయచోటికి సాగునీరు, త్రాగునీరు అందించేందుకు చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం. సంక్షేమ విషయంలో ప్రజలకు మేమింతిచ్చాం, మీరేంతి చ్చారు ఆధార్ కార్డు ద్వారా చేయమంటున్నాం. ఎమ్మెల్యేగా రాయచోటిని జిల్లా కేంద్రం చేయడమే కాక అన్ని రకాలుగా అభివృద్ధి చేశాం. గతంలో ప్రజలు దీవించారు, ఎంతో మేలు చేశాం, ఇంకా దీవిస్తే మరింత మేలు చేస్తాం. ప్రతి మండల కేంద్రాన్ని ఓ పట్టణం లాగా తీర్చిదిద్దుతామన్నారు. జగనన్న కాలనీలు నిర్మించాం, ఒకటిన్నర సెంటు గల 6వేల మందికి పట్టాలిచ్చాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి మంచి చేశాం కాబట్టి ఓటు అడిగే హక్కు కేవలం మాకే ఉందన్నారు. టిడిపికి ఓటు అడిగే వారు కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ఎక్కడికెళ్లారని ప్రశ్నించారు. ఆకలికి అలమటిస్తూ కరోనా సమయంలో ఆక్సిజన్ దొరక్క అల్లాడుతున్న రోజుల్లో ఏ ఒక్క టీడీపీ నాయకుడు బయటికి రాలేదే. అటువంటిపరిస్థితుల్లో ఆసుపత్రుల్లో నిద్రించాం అప్పటినుంచి సుమారు లక్ష గడపలను తిరిగి జరిగిన మంచిని వివరించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చక్కటి అవకాశం కల్పించారన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామని, రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రం రాయచోటి కావడం గర్వకారణంగా ఉందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటిలో సుండుపల్లి మార్గంలోని గంగోత్రి సమీపంలో జిల్లా పరిషత్ కార్యాలయ నిర్మాణానికి జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డితో కలసి1.2 కోట్ల జడ్పి నిధులతో 11 ఎకరాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో అనేక ప్రభుత్వ కార్యాలయాలు సమకుర్చుకోగలిగామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్దే ధ్యేయంగా పాలన సాగుతోందన్నారు. రాయచోటి పట్టణంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. వాణిజ్య పరంగా మదనపల్లి రోడ్డు అభివృద్ధి చెందిందని, గాలివీడు రోడ్లు, పార్కులు, పట్టణ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరేందుకు నగరవనం అభివృద్ధి చేశామన్నారు. మసాపేట, వరిగరోడ్డు ప్రభుత్వ కార్యాలయాలు, శిల్పారామం వంటి నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. చిత్తూరు రోడ్డులో టిటిడి కళ్యాణ మండపం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, అర్బన్ సెంటర్, గున్నికుంట్ల మార్గంలో జడ్పి క్యాంప్ కార్యాలయం ఏర్పాటయ్యాయన్నారు. సుండుపల్లి రోడ్డు ఫోర్ లైన్, రాయవరం వరకు డబుల్ రోడ్డు ఏర్పాటయ్యిందన్నారు. అంతర్జాయ ప్రమాణాలతో 29 ఎకరాలు క్రికెట్ స్టేడియం నిర్మాణం చేశామన్నారు.

## అద్భుతంగా కొట్టాలలో ఆలయ నిర్మాణం

### 21న విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: రాతి కట్టడంతో ఎంతో అద్భుతంగా కొట్టాల గ్రామంలో నిర్మించిన ఆలయ నిర్మాణం పూర్తయింది ప్రాచీన కట్టడాల శైలి తరహాలో ఈ ఆలయం కనిపిస్తుంది శుక్రవారం నుంచి ఆదివారం వరకు విగ్రహ ప్రతిష్టకు గ్రామ ప్రజలు ఏర్పాట్లు చేశారు శివ రామాలయాలు ఒకే చోట ఈ గ్రామంలో ఆలయ నిర్మాణం రూపు దిద్దుకుంది శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గంగా నయనం గణపతి పూజ మంగళ హారతి అభిషేకాలు నిర్వహిస్తారు అదే రోజు సాయంత్రం అగ్ని ప్రతిష్ట దీక్ష హోమం రాత్రి 9 గంటలకు కడప స్పందన డాన్స్ అకాడమీ వారిచే సాంస్కృతి కార్యక్రమాలు 20న శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నవగ్రహ చండి హోమాలు రాత్రి 9 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అవార్డు పొందిన ప్రొద్దుటూరు వారిచే కోలాటం ప్రదర్శన 21న ఆదివారం శ్రీ మద్గణపతి, నందీశ్వర, నాగుల కట్ట, వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి, ఆదిత్యాది నవగ్రహ ధ్వజ సహిత పార్వతీ కాశీ విశ్వేశ్వర స్వాముల విగ్రహ ప్రతిష్ట శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం నిర్వహిస్తారు అదే రోజు సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ సీతారాముల, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు ఈ మూడు రోజులు పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రజలు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేయుచున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఆయన పులివెందుల పట్టణంలో వైసీపీ తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు వివరించారు. అనంతరం ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధి వాటికి సంబంధించిన వివరాలను ఆయా కుటుంబ సభ్యులకు వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో వైయస్ జగన్, ఎంపీ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం తప్పకుండా వస్తుందని అప్పుడు మరింత అభివృద్ధి కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, నాయకులు చంద్రశేఖర్ నాయుడు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో అగ్నిమాపక వారోత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు కేంద్రాధికారి కె.పి. వెంకటరమణ ఆధ్వర్యంలో మైదుకూరు కేంద్రం నుండి బద్వేల్ రోడ్డు నందు ఉన్న శ్రీ శాంతినికేతన్ హైస్కూల్ నందు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కరపత్రాలు పంచి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు బహుళ అంతస్తులు ఏ విధంగా బయటికి రావలెను, పొగ గదిలో చిక్కుకున్న వారిని ఎలా బయటికి తీసుకొని రావలెను నీళ్లలో పడిన వాళ్లను ఎలా రక్షించవలెను, గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తపై ప్రయోగపూర్వకంగా చూపించి అగ్నిమాపక విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమం నందు హెడ్మాస్టర్ మదన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ కోటి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.4.21లక్షల రేషన్ బియ్యం సీజ్

### రాయచోటికి చెందిన ఇద్దరు అరెస్ట్



మదనపల్లి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా, రాయచోటి నుంచి మదనపల్లి మీదుగా లారీలో అక్రమంగా బెంగళూరుకు తరలిస్తున్న, పిడిఎస్ రేషన్ బియ్యాన్ని పోలీసులు సీజ్ చేసి ఇద్దర్ని అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి కథనం మేరకు వివరాలు. రాయచోటికి చెందిన గౌస్ మొహిద్దిన్, మక్బూల్ ఇద్దరూ డ్రైవర్లు కలసి లారిలో రూ. 4.21 లక్షల విలువైన 583 బస్తాల పిడిఎస్ రేషన్ బియ్యం అక్రమంగా బెంగుళూరుకు తరలిస్తుండగా సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బంది వెళ్లి, మదనపల్లి నెమలి నగర్ వద్ద లారీ సహా బియ్యం సీజ్ చేసి డ్రైవర్లను అరెస్టు చేశామన్నారు. లారీ సుమారు 25 లక్షలు అందులో పట్టుబడిన బియ్యం మరో 4.21 లక్షలు విలువైనవి సీజ్ చేసి ఇద్దరు డ్రైవర్లను అరెస్టు చేయగా మరొకరు పారిపోయాడని చెప్పారు. అయితే ఈ కేసులో బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారి ఎవరనేది పరారీలో ఉన్న నిందితుడు దొరికితే తెలుస్తుందన్నారు.

## బాధితులను పరామర్శించిన బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: వేంపల్లి మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. విద్యుత్ తీగలు తగిలి చంద్రఓబుల్ రెడ్డి అనే వ్యక్తి మృతి చెందాడు. బుధవారం జరిగిన స్వామి వారి ఊరేగింపు గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకు సంతోషంగా కొనసాగింది. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఊరేగింపు బండికి ఇనుముతో ఏర్పాటు చేసిన హనుమంతుడి విగ్రహానికి పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలి ఒకరు మృతి చెందగా పది మందికి గాయాలు అయ్యాయి. హుటాహుటిన వారిని పులివెందుల ఆసుపత్రికి తరలించారు. సంఘటన గురించి తెలుసుకున్న పులివెందుల తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి. ప్రమాదంలో మరణించిన చంద్ర ఓబుల్ రెడ్డి బంధువులను ఓదార్చారు. ఏది ఏమైనా శ్రీరామనవమి పర్వదినాన గ్రామంలోని ప్రజలందరూ ఎంతో సంతోషంగా గ్రామోత్సవం జరుపుకుంటుండగా అనుకోకుండా ప్రమాదం జరిగి ఒక వ్యక్తి చనిపోవడం పదిమంది గ్రామస్తులకు గాయలు కావడం బాధాకరమని ఆయన అన్నారు. ప్రమాదంలో మరణించిన చంద్ర ఓబుల్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.

## 24న తిరుమలకు పాదయాత్ర

రాజుపాళెం,మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలలో వెలిసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానానికి వెళ్లేందుకు ఈనెల 24న బుధ వారం మండల కేంద్రమైన రాజుపాళెం నుండి పాదయాత్రగా బయలు దేరుతున్నట్లు స్వామివారి సేవకుడు బూతురు జయరామిరెడ్డి తెలిపారు.అదే రోజు ఉదయం 6 గంటలకు శ్రీ కోదండ రామాలయం వద్దకు పాదయాత్రకు వచ్చే భక్తులు చేరుకోవాలన్నారు.ఈ పాదయాత్రకు వచ్చే వారికోసం దారి పొడవునా ఉదయం అల్పాహారం భోజన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈనెల 30 తేదీలోగా తిరుమలకు చేరుకుంటామన్నారు గత ఐదేళ్లుగా తిరుమలకు ఈ పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు.పాదయాత్రగా బయలుదేరి ఏడుకొండల వారిని దర్శించుకోవడం వల్ల స్వామివారి కృపకు పాత్రులు అయితామన్నారు పాదయాత్రకురాదలచినభక్తులు9182099517-7989974405 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులుగా మారోతు మల్లికార్జున



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలానికి చెందిన మారోతు మల్లికార్జున నియమితులయ్యారు. గురువారం ఈ నియామకాలపై టిడిపి అధిష్టానం నుండి ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా మారోతు మల్లికార్జున మాట్లాడుతూ టిడిపిలో కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత సనం ఉంటుందని, ఎన్నారై విభాగంలో తాను చేసిన సేవలను గుర్తించి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమించడం చాలా ఆనందంగా ఉందని, తప్పనిసరిగా అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా టిడిపి గెలుపుకు పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేస్తానని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని, అలా వచ్చేలా నూటికి నూరు శాతం రాజంపేట పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో అనుకూల ఫలితాలు రాబట్టేందుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. అలాగే తన నియమకానికి సహకరించిన అధిష్టానానికి, జిల్లా, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైలు కింద పడి వ్యక్తి దుర్మరణం



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని బ్రాందీ షాప్ వెనక ప్రాంతంలో ఉన్న రైలు పట్టాల వద్ద గురువారం తెల్లవారుజామున శంకర్రాజు వయసు 56 అనే వ్యక్తి మృతి చెం దినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘ టనా స్థలానికి చేరుకొని వివరాలను రైల్వే అధికారులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందో అన్న కోణంలో దర్యాప్తు చేప ట్టారు. మృతుడి భార్య ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నదని స్థానికులు తెలిపా రు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు

### నవోదయ విద్యార్థులకు అవగాహన



మదనపల్లె, మేజర్‌న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు జవహర్ నవోదయ విద్యాలయం నందు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, ఎల్పిజి గ్యాస్ సిలిండర్ లీకైనప్పుడు మంటలు వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో రెస్క్యూ ఆపరేటర్స్, స్విమ్మింగుకి సంబంధించిన లైఫ్ బాయ్, లైఫ్ జాకెట్ వంటి పరికరాల వినియోగం గురించి వివరించారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే 101 లేదా 08571 222101 నెంబరుకు సంప్రదించాలని అగ్నిమాపక అధికారి జి.శివప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి పి.అనిల్ కుమార్, జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ బి.గోవింద రావు,వైస్ ప్రిన్సి పల్ టి.వేలా యుధన్, అగ్నిమాపక సిబ్బంది విజయ్ కుమార్, ఆనంద్, అబ్దుల్ హమీద్, మురళీ, రాజేంద్ర, ఇమ్రాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేను ముఖ్యమంత్రి కావడానికి ఎవరి కాళ్లు పట్టుకోలేదు

### కేంద్ర అధిష్టానమే నన్ను ప్రకటించింది : నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

పీలేరు మేజర్‌న్యూస్ : ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం తర్వాత కేంద్రం అధిష్టానం నన్ను ముఖ్యమంత్రిగా చేసిందని నేను ఎవరి కాళ్లు పట్టుకోని పదవిని తెచ్చుకోలేదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పిన దాంట్లో అర్థం లేదని ప్రస్తుతం బిజెపి అభ్యర్థిగా నరేంద్ర మోడీ నడ్డా చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ఎంపిక చేశారని రాజంపేట బిజెపి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక గాంధీ సర్కిల్ వద్ద ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని నియోజకవర్గాల అభివృద్ధిలో భాగంగా పీలేరు నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేశానని కలికిరిలో సైనిక్ స్కూల్ జేఎన్టీయూ కళాశాలలు ఏర్పాటు చేశామని. కేంద్ర స్థాయిలో సైనిక్ స్కూల్ రెండవదిని ఇది తేవడానికి గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రయత్నించి విఫలమయ్యారని అయినా నేను పట్టుదలతో సాధించన్నాని ప్రతి సంవత్సరం 5000 మంది విద్యార్థులు దేశ నలుమూలల నుంచి వచ్చి ఇక్కడికి వచ్చి చదువుకొని పోతున్నారని ఈ కీర్తి పీలేరు నియోజకవర్గానికి దక్కిందని ఆయన తెలిపారు. ఎన్నికల దగ్గర పడుతున్నాయి ఈ నియోజకవర్గంలో దోపిడీదారులు భూ కబ్జాలు ల్యాండ్ సాండ్ ఎక్కువ అయ్యాయని వచ్చే ఎన్నికలలో వాళ్లు కావాలా మేము కావాలా మీరే తేల్చుకోవాలని గత 50 సంవత్సరాల పాలనలో ఎక్కడ గాని ఒక రూపాయి అవినీతికి పాల్పడలేదని పుంగనూరు మంత్రి చేస్తున్న చేసిన ఆగడాలు అందరికీ తెలిసిందేనని పీలేరు నియోజకవర్గం లోని పీలేరు మండలం అభివృద్ధి చెందుటకు మదనపల్లి రోడ్డులో 700 ఎకరాలు పారిశ్రామిక వాడగా చేయుటకు స్థల సేకరణ చేశామని అయితేఅక్కడ ఇంతవరకు ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదని ఎంపీ మిథున్ రెడ్డి ఈ పథకాన్ని తుంగలో తొక్కి ?200 ఎకరాలు ఏపీఐఐసి నుండి తీసుకొని ఇండ్ల జాగా లాగా మార్చారని . ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డీకేటి భూములనుఫ్రీ ల్యాండ్ గా చేశారని ఆ భూములను ఆ పార్టీ వారి కొనుగోలు చేస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 90000 వేలకోట్లు లోటు బడ్జెట్ ఉండేదని. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న తర్వాత 2 లక్షల కోట్లు లోటు బడ్జెట్ గా ఉండేదని ప్రస్తుతం ముఖ్యమంత్రి 8 లక్షల కోట్లు లోటు చూపిస్తున్నారని ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అరాచకాలకు పరాకాష్ట అవుతుందని పంచాయతీ ఎన్నికలు, ఎంపీపీ ఎన్నికలు, జడ్పీ ఎన్నికలు జరగవని ఎంపీ అభ్యర్థిగా నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా మా సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే రాజంపేట తో పాటు పీలేరును అన్ని రంగాలలో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు నూటికి నూరుపాళ్ళు ముఖ్యమంత్రి అవుతారని కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

## ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం



రాయచోటి, మేజర్‌న్యూస్ : రాయచోటి అబ్బవరం గ్రామపంచాయతీ పరిధిలోని దిగువ అబ్బవరం హరిజనవాడ, ఇందుకూరు పల్లె, అబ్బవరం, మున్సిపాలిటీ పరిధిలోని ఆవుల వాళ్ళ పల్లె, మాసాపేట రెడ్డివారిపల్లె లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లా బకష్ ఇంటింటికి వెళ్లి ప్రచారం ముమ్మరం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన తొమ్మిది గ్యారెంటీల గురించి తెలియజేశారు. మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ, ఉపాధి హామీ కూలికి రోజుకు కనీసం 400 రూపాయలు వేతనం. ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇళ్ళు. వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్. కేజీటు పీజీ వరకు ఉచిత విద్య కల్పిస్తామని ఆయన అన్నారు.హస్తం గుర్తుకే ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా ఎస్సీ అధ్యక్షుడు మంజునాథ, డి సి సి జనర్ సెక్రెటరీ అమీర్ భాష, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, రాయచోటి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే వైసిపి గెలుపుకు దోహదం..!



గోపవరం మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి చేరువయ్యారని బద్వేలు యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి అన్నారు. గోపవరం మండలం ఎస్ రామాపురం గ్రామాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని ఆయన చేపట్టారు. బద్వేలు యువనాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి నియో జకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి కలసి చేపట్టిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో భాగంగా వారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వం చేసిన మేలును వారికి వివరించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్దిని వివరించారు. ఇలానే సంక్షేమ పథకాలు రావాలంటే “ఫ్యాన్” గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థురాలు సుధమ్మ గారిని ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి గార్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ‘మేమంతా సిద్ధం’ బస్సు యాత్రలకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు భౌతిక దాడులకు పాల్పడటం సిగ్గుచేటు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీ నర్ మల్లికార్జు రెడ్డి, సర్పంచ్ రాధాకృష్ణ, హరికృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, శ్రీరాములు, హరికృష్ణ రెడ్డి, జేఏసీ కన్వీనర్ పుల్లయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, జిల్లా విభజన విభాగ అధ్యక్షులు నాగిరెడ్డిశ్రీకాంత్ రెడ్డి, అక్కల్ రెడ్డి పల్లి రామ్మోహన్ రెడ్డి, గంగనపల్లెగంటా రమణారెడ్డి, కొండారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, తిరుపాలు,శివజిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారా యణరెడ్డి, పార్టీ నాయకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరించండి : డా॥ వైఎస్ సునీతా రెడ్డి

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళ్తామని మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె వైయస్ సునీతరెడ్డి పేర్కొన్నారు. గురువారం పులివెందుల పట్టణంలోని వినాయక స్వామి ఆలయంలో వైయస్ సునీత రాజశేఖర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆలయం వద్ద నుండి పట్టణ ప్రధాన వీధిలో ఓటర్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ షర్మిలకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అనంతరం ఏపీసీసీ మీడియా చైర్మన్ ఎన్.తులసి రెడ్డి మాట్లాడుతూ కడప పార్లమెంట్ అభ్యర్థిగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైయస్ షర్మిల పోటీ చేస్తున్నారని ప్రజలు ఆమెను ఆశీర్వదించాలని అన్నారు. ఈరోజు కానీ రేపు కానీ పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గ ప్రజలు ఎంతైనా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల వరకు వ్యవసాయ



రుణాలు మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయి పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఒకసారి పులివెందుల ప్రాంత రైతాంగం ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి, శివ ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లిలో జోరుగా మండిపల్లి ప్రచారం



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ : లక్కిరెడ్డిపల్లె మండలంలోని పందిళ్ళపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సోమలవారిపల్లె నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు బాణా సంచాలు పేలుస్తూ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ఆడపడుచులు కర్పూర హారుతులతో నీరాజనం పలికారు.గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని రాయచోటి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని రాయచోటి నియోజకవర్గ ప్రజా సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని ప్రజలను వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన తనను రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి ఆదరించాల్సిందిగా కోరారు.ఈ ఎన్నికల ప్రచారంలో ఏఐసీసీ రాష్ట్ర డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మండల నాయకులు, సిద్ధక వెంకట్రామిరెడ్డి మూగి రమణ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి దప్పేపల్లి నాయకులు వెంకట రమణ గ్రామ ముఖ్య నాయకులు,టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా

### ఉత్సాహంలో పార్టీ శ్రేణులు





మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఇందులో భాగంగా గురువారం ఉమ్మడి పార్టీల నాయకులతో కలిసి పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.పట్టణంలోని శ్రీకృష్ణ థియేటర్ దగ్గర శీనా టీస్టాల్ నందు టీ వేస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.విరామ సమయంలో టి సేవిస్తూ నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొంటూ త్వరలో జరిగే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అదేక్రమంలో 6వ వార్డు శివాజీ నగర్, ఎస్టేట్, రెడ్డెప్ప నాయుడు కాలనీ నందు విస్తృత ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో అలోచించి, ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో టిడిపి ఎన్డీఏ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.కావున మదనపల్లిలో టిడిపి అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుకు,ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి,అభివృద్ధి చేయడానికి ముందుంటామని పేర్కొన్నారు.ట్రైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు షాజహాన్ బాషాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.దీనిపై షాజహాన్ బాషా స్పందిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో నాదెండ్ల విద్యాసాగర్,నాగూర్ వలి,షంషీర్, బీదం గురునాథ్ యాదవ్,జీవీ నాయుడు వార్డు ప్రజలు,టిడిపి జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో గెలుపు పుల్లంపేట కీలకం కావాలి

### ఈసారి మండలంలో మెజార్టీ తథ్యం - ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలి

### ఇండియా కూటమి అధికారంలో వస్తేనే అభివృద్ధి - రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

పుల్లంపేట,మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయంలో పుల్లంపేట మండలం కీలకము కావాలని, ఈసారి పుల్లంపేట మండలంలో మెజార్టీ ఖాయమని, ఆ దిశగా కూటమి నాయకులను కలుపుకొని పోయి టిడిపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి సూచించారు. గురువారం పుల్లంపేట మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లోను వైసీపీ గెలుపుకు పుల్లంపేట మండలం కీలకంగా ఉందని, అయితే ఈసారి మాత్రం ఆ చరిత్రను మార్చివేసి మంచి మెజార్టీని ఈ మండలంలో సాధించి రైల్వే కోడూరు విజయంలో ప్రధాన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అందరూ సీనియర్ నాయకులని ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలో అవగాహన ఉందని, అందుకే పుల్లంపేట మండలంలో ప్రచార కమిటీ ద్వారా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని, అలాగే ప్రతి నాయకునికి కార్యకర్తకు అండగా ఉంటామని, 19వ తేదీన జరిగే నామినేషన్ కార్యక్రమానికి, 24వ తేదీన జరిగే అధినేతల ప్రచార సభలకు పెద్ద ఎత్తున నాయకులను కార్యకర్తలను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు.పుల్లంపేట మండలంలో ప్రచార కమిటీలు ఎలా పనిచేయాలి, ఏ విధంగా ముందుకు వెళ్ళాలి, ఏ విధంగా వెళితే పుల్లంపేట మండలంలో తెలుగుదేశం పార్టీ ఎలా అత్యధిక మెజార్టీ వస్తుంది అనేదాన్ని మీద చర్చించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మాజీ మార్కెట్



చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట మండల అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు ,ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలీ జగదీశ్వర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు,కేశినేని నారాయణ నాయుడు, లింగుట్ల వెంకటరమణ, దేవరకొండ నరసింహ,సీనియర్ నాయకులు ముమ్మినేని విజయ్ కుమార్ చౌదరి, వెంకటసుబ్బయ్య యాదవ్, యూనిట్ ఇన్చార్జి చుండు ఈశ్వరయ్య నాయుడు, ముద్ద గంగిరెడ్డి, ఆకేపాటి సుధాకర్ రెడ్డి, కర్ణం రాజా నాయుడు, బాసినేని మనోహర్, కాకర్ల ప్రభాకర్, మురళి రెడ్డి, నరసాపురం శివాజీ, చిన్నం శివయ్య, ఎస్సీ నాయకులు గంగాధర, కొండంపల్లి మల్లి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టండి..టీడీపీ మహిళలు

### టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డికి మద్దతుగా మునిసిపాలిటీ పరిధిలోని గురువారం 6వవార్డు ఎర్రన్న కాలనీ,ఇంటింటా ప్రచారం చేస్తున్న వరదరాజులరెడ్డి కుటుంబ సభ్యులు మెట్టుపల్లె అనురాధ, అరుణ, నంద్యాల మీనా ప్రజలను అభ్యర్థిచారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎర్రన్న భాగ్యమ్మ మహిళా నాయకురాలు లక్ష్మీనారాయణమ్మ లక్ష్మి శైలజా బిజెపి నాయకురాలు శివకల్యాణితెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాస్ యాదవ్ వీరి సతీమణి తాటి రామ తులసమ్మ వీరి అల్లుడు గౌతమ్ పోయిన గోపీనాథ్ యాదవ్ చింతలపూడి నరసింహ యాదవ్ వీరి మనవళ్లు బట్టు ప్రసాద్ యాదవ్ బీర్రు విష్ణువర్ధన్ యాదవ్ మాజీ కౌసర్ భాగ్యమ్మ మాజీ కౌన్సిలర్ ఎర్రన్న వీరి కుమార్తెకుమారి వీరి కుమారులు రాజశేఖర్ రమేష్ భార్య సరస్వతి రవి వీరి అల్లుడు నల్ల బల్లే రామాంజనేయులు, బిటెక్ గొంది పల్లె సన్నోడు మాడెం గురు ప్రసాద్ రెడ్డి, నా రెడ్డి సత్యనారాయణ రెడ్డి, గణేష్, రెడ్డి గుమ్మల సుదర్శన్ రెడ్డి, ఫైనాన్స్ శ్రీనివాస యాదవ్, మైనార్టీ నాయకుడు కమల్ భాష, వెంకటాపురం సుబ్బారెడ్డి కుమారులు సిమెంటు సుబ్బారెడ్డి, నాగేశ్వర్



రెడ్డి, ప్రజా మెడికల్ రాము మోహన్ రెడ్డి, మేస్త్రి సగిలి నాగ సుబ్బా రెడ్డి, స్టూడియో బాలాజీ, కరెంటు శివ, చీమల రాజశేఖర్ రెడ్డి, రామాజీ, ఓబులేసు, అరకట వేముల కొండయ్య, చౌటపల్లి హుస్సేన్ కాటం గౌరీ, మచ్చ రాజేశ్వరి, ఉమాదేవి, కైరోన్ మీసా, లలితమ్మ, వడ్డే రమాదేవి, వడ్డే సుబ్బమ్మ, వడ్డే రాధిక, తాటి జ్యోతి, బండారు వెంకటమ్మ, ముచ్చుకోటసాయి, కాశిపోగుల నాగేష్, సుజాత, పార్వతి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25,26 తేదీలలో మిట్స్ కళాశాలలో ఆశ్వ -2కె24 ప్రారంభం



కురబలకోట, మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఈ నెల 25 మరియు 26వ తేదీలలో జాతీయ స్థాయిలో టెక్నో - కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఆశ్వ 2కె24 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలను ప్రారంభించారు.జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్,వాలీబాల్,కబడ్డీ మరియు ఇతర పోటీలను ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు.ఎంతో మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు రావడం ఎంతో ఆనందంగా ఉన్నదని అన్నారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది జాతీయ స్థాయిలో టెక్నో - కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఆశ్వ 2కె24 కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా జయచంద్ర రెడ్డి నామినేషన్



ములకలచెరువు, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా దాసరిపల్లి జయచంద్రారెడ్డి శుక్రవారం తంబళ్లపల్లె తహసిల్దార్ కార్యాలయంలో అట్టహాసంగా నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఉదయం ములకలచెరువు పార్టీ కార్యాలయం నుండి జయచంద్ర రెడ్డి తన అనుచర వర్గంతో భారీ ర్యాలీతో తంబళ్లపల్లెకు చేరుకుంటారు. అనంతరం తంబళ్లపల్లె నియోజకవర్గం లోని 6 మండలాలకు చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ స్కూటర్ ర్యాలీ తంబళ్లపల్లె పురవీధుల్లో నిర్వహిస్తారు. తదుపరి వేలాదిమంది ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో భారీ ర్యాలీగా తంబళ్లపల్లి తాసిల్దార్ కార్యాలయం చేరుకొని నామినేషన్ పత్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆరు మండలాల నుండి భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలు, వేలాదిగా జనాలు తరలించడానికి మూడు పార్టీల నాయకులు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# కాంట్రాక్టర్‌కి కాసులు.. లబ్ధిదారునికి పంగనామాలు...!

## జగనన్న గృహాలలో పక్కా మోసం






బద్వేల్ మేజర్‌న్యూస్: అధికార వైసీపీ ప్రభుత్వం అటహాసంగా ప్రారంభించిన జగనన్న పక్కా గృహాల నిర్మాణంలో అడుగడుగున పక్క మోసాలే జరుగుతున్నాయి కాంట్రాక్టరల జోబులు కాసులతో నింపేందుకు కంకణం కట్టుకున్న హౌసింగ్ అధికారులు శక్తి వంచన లేకుండా గుత్తేదారుడికి సహాయ సహకారాలు అందించడంతోపాటు లబ్ధిదారుడికి తీరని అన్యాయం చేస్తున్నారు. బద్వేలు పట్టణంలో పలు ప్రాంతాలలోనిర్మించిన జగనన్న కాలనీలలో వల్లేరువారిపల్లె సమీపంలో బద్వేలు పెద్ద చెరువుకు దగ్గరగా ఏర్పాటుచేసిన జగనన్న పక్క గృహాల సముదాయం అన్నిటికన్నా పెద్దది అని చెప్పుకోవచ్చు వందలాది ఇండ్లు అనేక విభాగాలుగా ఈప్రాంతంలో నిర్మించారు ప్రధానంగా బద్వేలు ప్రాంతంలోని ఎగువ బ్రాహ్మణ వీధి దిగువ బ్రాహ్మణ వీధి పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు సుమిత్రానగర్ రామాంజనేయనగర్ తదితర పలు ప్రాంతాలకు చెందిన సొంత ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేసి వారందరికీ పక్కా గృహాలు నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు ప్రధాని మోడీ ఆవాస్ యోజన పథకం కింద అమలు అయ్యే ఈ గృహాల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా తక్కువ అయినప్పటికీ అట్టహాసంగా జగనన్న గృహాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది అనుకున్నదే తడువుగా స్థల సేకరణ నిర్మాణ పనులు చక చక జరిగిపోయాయి ఇందులో కొంతమంది లబ్ధిదారులకు డబ్బు ఇస్తాము మీరే నిర్మించుకోండి అనే ఒక పథకం ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని మరొక పథకం అధికారుల ముందు ఉంచారు 85 శాతానికి పైగా ప్రభుత్వమే నిర్మించిఇవాలనే పద్ధతికి మద్దత్తు పలికారు ఆర్థిక స్తోమత కలిగిన కొంతమంది మాత్రం ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తే తమకు ఇష్టమైన రీతిలో నిర్మించు కుంటామని చెప్పడమే కాకుండా ప్రభుత్వం ద్వారా అందే నగదు కాంట్రాక్టర్ అకౌంట్ కు బదిలీ అయ్యేందుకు అనుకూలంగా సంతకాలు పెట్టలేదు వీరు మినహాయించి దాదాపు 90శాతం లబ్ధిదారులు ప్రభుత్వం ద్వారా తమ తమ వ్యక్తిగత అకౌంట్లకు చేరే నగదు కాంట్రాక్టర్కు బదిలీ అయ్యేందుకు అనుకూలంగా ఆయా వార్డు సచివాలయాలలో సంతకాలు చేశారు. పెద్ద ఎత్తున సాగిన పక్క ఇండ్ల నిర్మాణంలో జగనన్న పక్క ఇండ్ల సముదాయంలో నిర్మాణ పనులు చక చక సాగాయి ప్రభుత్వం అట్టా హసంగా ఇంటిని పూర్తిగా నిర్మించడమే కాకుండా రంగులు వేసి తాళాలను లబ్ధిదారులకు అందజేస్తామని అట్టహాసంగా ప్రచారం చేశారు సదరు కాలనీలలో మౌలిక సదుపాయాల బాధ్యత తమదేనంటూ గ్రాఫిక్ ఇళ్లతో లబద్ధిదారులను నమ్మ పలికారు పై కప్పు వరకు ఇండ్లు నిర్మించిన కాంట్రాక్టర్ పత్తాలేకుండా పోయారు ఇండ్లు నిర్మించమని అడిగినవారికి అడగని వారికి సైతం చకచక సెంటు స్థలంలో నాసిరకంగా ఒక కట్టడాన్ని నిర్మించి కాసులు కొల్లగొట్టారు ఇందులో వింత ఏమిటంటే ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఐసిఐసిఐ బ్యాంక్ అకౌంట్లో విడతలవారీగా తమ నగదు జమ అయినట్లు చూపించడం కొద్ది నిమిషాలలోనే సదరు నగదు కాంట్రాక్టర్ అకౌంట్ కు బదిలీ కావడం జరిగిపోయాయి ఇందుకు సంబంధిత గృహనిర్మాణ శాఖ అధికారులు కాంట్రాక్టర్‌కు అనుకూలంగా పావులు కలిదిపి జోబులు నింపుకున్నారు ఎలక్షన్ కోడ్ వస్తుండడం తో పైకప్పు వేసి పూతలు కిటికీలు తలుపులు ఇంటి లోపలి నిర్మాణ పనులు లెట్రిన్,బాత్రూంలో తదితర పనులు ఏమి చేయకుండా లబ్ధిదారుల అకౌంట్లోని మొత్తం నగదు తమ అకౌంటుకు బదిలీ అర్థ తరంగా నిలిచిపోయిన గృహాల లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ అధికారులను కలవగా తూతూ మంత్రంగా కిటికీలు తలుపులు ఇచ్చి మీరే ఇల్లు పూర్తి చూసుకోండి అంటూ ఉచిత సలహా ఇచ్చారు 60 శాతం పూర్తి అయిన ఈ గృహాలను పూర్తిస్థాయిలో నిర్మించుకునేందుకు వెళ్లిన లబ్ధిదారులకు విద్యుత్ పరికరాలు సిమెంట్ శానిటరీ వస్తువులు ఇస్తాము అంటూ లబ్ధిదారుడి అకౌంట్లో నగదును పరిశీలించి కొంతమందికి గృహ నిర్మాణ శాఖ అధికారులు వస్తువులను ఇచ్చారు. సిమెంట్ కోసం పట్టణంలోని చెన్నంపల్లి వద్ద పాలిటెక్నికల్ కాలేజీ సమీపంలో రెండు గోడలను ఏర్పాటు చేసి గృహ నిర్మాణ సంబంధిత వస్తువులను ఇచ్చే విధంగా నామమాత్రపు చర్యలు తీసుకున్నారు.

### కాంట్రాక్టర్ల లబ్ధి కోసం అధికారుల పాట్లు..

జగనన్న పక్క గృహాల నిర్మాణాన్ని అరకొర పూర్తి చేసి పై కప్పు నిర్మించి పత్తా లేకుండా వెళ్లిపోయిన కాంట్రాక్టర్ సంక్షేమం కోసం గృహ నిర్మాణ శాఖ అధికారులు బాధ్యతను నెత్తికెత్తుకున్నారు లబ్ధిదారుడి ఆధార్ కార్డు ఆధారంగా చిరునామా సేకరించి గృహ నిర్మాణానికి అవసరమైన వస్తువులు ఏవి తీసుకొని లబ్ధిదారుల బయోమెట్రిక్ సేకరించడం ద్వారా పూర్తి అయిందని చెప్పే కాంట్రాక్టర్ మోసానికి అధికారులు వంతపడుతున్నారు పొరపాటున సదరు లబ్ధిదారులు బయోమెట్రిక్ వేస్తే పూర్తిస్థాయిలో ఇండ్లు నిర్మింపబడిందని అకౌంట్లో ఉన్న లబ్ధిదారుడి నగదును దర్జాగా కాంట్రాక్టర్ కు అప్పగించి తమ స్వామి భక్తిని చాటుకుంటున్నారు అక్రమ సంపాదన కోసం ఏ అడ్డగడ్డైన తిని అధికారులు జగనన్న గృహాల నిర్మాణం అసంపూర్తిగా ఉందని తెలిసి సంబంధిత వ్యక్తులకు గృహ నిర్మాణ సామాగ్రి మంజూరు చేయకపోగా లబ్ధిదారుడి అకౌంట్లో ఉన్న అరకోర నగదును సైతం కాజేసేందుకు రంగం సిద్ధం చేశారు లబ్ధిదారుల చిరునామా మేరకు కలసి బయోమెట్రిక్‌లో ముద్రవేయాలని లబ్ధిదారులను బలవంతం చేస్తున్నారు ఎలక్షన్ కోడ్ వచ్చింది కనుక ఏ విధమైన నిర్మాణ పనులు జరగవని తెలిసిన కొంతమంది లబ్ధిదారులు కేంద్ర రాష్ట్రాల వాటాగా లబ్ధిదారుడికి మంజూరు అయ్యే ప్రతి ఇంటికి 1, 80,000 రూపాయలు వచ్చినట్లే వచ్చి ఎలా మాయమైందని నిలదీస్తున్నారు. ప్రస్తుతానికి ఇంటి పైకప్పు వరకు పూర్తయి మిగిలిన నిర్మాణ పనులకు నోచుకోక అర్థతరంగా ఆగిన గృహ నిర్మాణాల సము దాయంలో కీలకమైన మౌలిక సదుపాయాలలో రోడ్లు డ్రైనేజీ నిర్మాణం త్రాగునీటి వసతి వంటి ప్రాథమిక అవసరాలను ప్రభుత్వం తీర్చకపోవడంతో కేవలం అలంకారప్రాయంగా మారాయి పట్టణానికి దూరంగా నిర్మించిన ఈ గృహాలు అసంపూర్తిగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారాయి ఇకపై ప్రభుత్వ సహాయము లభించదు గనుక లబ్ధిదారులు తమ తమ ఇండ్లను తామె పూర్తి చేసుకోవాలని కల్లబొల్లి మాటలతో మోసగిస్తున్న గృహ నిర్మాణ శాఖ అధికారుల ఉచ్చులో పడకుండా బయోమెట్రిక్ విధానం ద్వారా ఇండ్లు పూర్తి అయినట్లు వేసే ముద్రను వెయ్యకుండా జాగ్రత్త పడాలని పలువురు వ్యక్తులు లబ్ధిదారులకు సూచిస్తున్నారు.

# డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి సుడిగాలి పర్యటన

వేంపల్లె మేజర్ న్యూస్:పులివెందుల నియోజకవర్గంలో మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. గురువారం ఉదయం పులివెందుల పూల అంగళ్ల కూడలి వద్ద మాజీ మంత్రి వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునితరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం బసిరెడ్డిపల్లి, బొగ్గుడుపల్లి, పెద్ద జుటూరు, చింతల జుటూరు, పెర్నపాడు, గొందిపల్లి, అలవలపాడు, అయ్యవారిపల్లి తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థిని వైఎస్ షర్మిలారెడ్డి, త్వరలో ప్రకటించబోయే పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థికీ తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షలు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, అమర్నాథ రెడ్డి, ఉత్తన్న, చెన్నకేశవ, సుబ్బరాయుడు, వేమయ్య, వినయ్, రాజా, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తి రామాయణం

## ఆచార్య మూలే మల్లికార్జున రెడ్డి




కడప కల్చరల్ మేజర్‌న్యూస్: ఉన్నతమైన, ఉత్తమమైన శీలం, ప్రవర్తన, వికాసం, దిశగా పయనించేటందుకు యువతకు స్ఫూర్తిని ఇవ్వాలంటే వాళ్లకి అందించేందుకు రామాయణ కథ కంటే మంచి నీతి గ్రంథం మరొకటి లేదని మల్లికార్జున రెడ్డి అన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానాలు- హిందూ ధార్మిక సంస్థలు,తిరుపతి వారి ఆధ్వర్యంలో ఒంటిమిట్ట కోదండ రామస్వామి వారి శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి "రామాయణము -జాతికి సందేశం" అనే అంశంపై మాట్లాడుతూ రామాయణం ఒక పురాణ కథ కాదని,అది మరే పుస్తకానికి లేనంత ప్రజాభిమానాన్ని పొంది వేలాది సంవత్సరాలుగా హైందవ సమాజంలో సభ్యులందరి పూజలను అందుకుంటూ వస్తున్న మహోత్తర ఇతిహాసమని అన్నారు. జీవితములో అన్ని సందర్భాలకు అనువైన, అనుసరణీయమైన గుణపాఠాలు రామాయణంలో కనిపిస్తాయని,రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రం, సామాజిక శాస్త్రం మనస్తత్వ శాస్త్రం,నాయకత్వం,కార్య పాలనా శాస్త్రం, మానవీయమైన విలువలు,నైతికత లాంటి విషయాలన్నింటికీ సంబంధించిన పాఠాలు రామాయణం ద్వారా నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కావ్యంలో ఆదర్శపురుషుడు,ఆదర్శ స్త్రీ,ఆదర్శప్రాయుడైన సోదరుడు, ఆదర్శ మిత్రుడు, ఆదర్శంగా నిలిచే దూత, ఆదర్శప్రాయుడైన పరిపాలకుడు,ఆదర్శ నాయకుడు, ఆదర్శప్రాయమైన సహచర బృందం - వీరందరినీ వాల్మీకి మహర్షి మనకు రామాయణంలో కళ్ళకు కట్టినట్లు వర్ణించి చెప్పాడని అన్నారు కార్యక్రమంలో ఆచార్య తప్పట రామప్రసాద్ రెడ్డి ఒంటిమిట్ట రామాలయం- ప్రాశస్త్యం, గంగనపల్లి వెంకటరమణ హనుమత్ సందేశం, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి రామలక్ష్మణుల భాతృ ప్రేమ, యలమర్తి మధుసూదన శ్రీకృష్ణ లీలలు, కొత్తపల్లి నరసింహులు రామాయణం- రామరాజ్యం -లోకా జగన్నాధశాస్త్రి సుందరకాండలపైన ప్రసంగించారు.

# గాలివీడు నూతన తహసిల్దార్‌గా శ్రీనివాసులు



గాలివీడు, మేజర్‌న్యూస్ : గాలివీడు మండలం నూతన తహసిల్దార్‌గా ఎం. శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహించారు. ఇందులో భాగంగా గాలివీడు మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్‌కు పలువురు అభినందనలు తెలిపారు. విధుల్లో అలసత్వం లేకుండా పని చేస్తామని నూతన శ్రీనివాసులు తెలిపారు.

# కూలేందుకు సిద్దంగా విద్యుత్ స్తంభం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో చింతలపల్లె పంచాయతీ మొండ్రుపాలెం దళితవాడలో విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలి పోతుందో తెలియక కాలనీవాసులు క్షణక్షణం భయం గుప్పెట్లో బ్రతుకుతున్నారు. గత కొన్ని నెలలుగా విద్యుత్ సరఫరా చేసే స్తంభం శిధిలావస్థకు చేరి కూలి పోయే ప్రమాదం పొంచి ఉందని, గట్టిగా గాలి వస్తే చాలు కరెంటు స్తంభం కింద పడే అవకాశం ఉన్నదని గ్రామస్తులు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నారు. కానీ వారి మొరను ఆలకించే నాధుడేవరూ లేక, ఎవరికి చెప్పుకోలేక అర్థం కాక దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కరెంటు స్తంభం పరిస్థితి చూసి ప్రజలు ఆ వీధికి రావాలంటే భయపడిపోతున్నారు. తమ పిల్లలను ఆడుకోవడానికి అటువైపు రాకుండా కాపాడుకుంటున్నారు. సమస్య చిన్నదిగా కనిపించిన ఏదైనా జరగరానిధి జరిగితే పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు వివిధ పార్టీల నేతలు వాపోతున్నారు. ఇప్ప టికైనా విద్యుత్ శాఖ సంబంధించిన ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కూలిపోవడానికి సిద్ధంగా ఉండి, ప్రమాదకంగా మారిన కరెంటు స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రక్తదానం చేసిన ఆర్మీ యువకుడు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమమిళ్ళ పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్యం తో బాధపడుతున్న కట్టకింద పల్లె గ్రామానికి చెందిన ఓ గర్భిణీ స్త్రీ కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపా ధ్యక్షులు వీరపోగు రవినీ సంప్రదించారు. అతను వెంటనే స్పందించి రవి మిత్రుడు ముసల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన నాగేంద్ర రెడ్డి (ఆర్మీ) రక్త దానం చేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి రక్తం అవసరమైతే జిల్లా ఉపా ధ్యక్షులు వీరపోగు రవి సెల్ 9110399831కు సంప్రదించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారాలని కోరారు. గర్భిణి స్త్రీ కుటుంబ సభ్యులు రక్తదానం చేసిన నాగేంద్ర రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## శతాబ్దాల వారసత్వ సంపదను కాపాడు కోవాలి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: 200 సంవత్సరాల నాటి వారసత్వ సంపదను భద్రంగా కాపాడటం వెనుక చర్చి నిర్వాహకుల కృషి ఉందని, వారంతా అభినంద నీ యులని భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం, పురావస్తు పరిరక్షణ దినోత్సవాల సందర్భంగా గురు వారం ఆయన బృందం నగరంలోని తొలి చర్చి, తొలి మసీదు, తొలి దేవాలయంతోపాటు ఇతర పురాతన భవనాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాత రిమ్స్ వద్దగల కాంగ్రిగేషనల్ టౌన్ చర్చిని సందర్శించారు. అత్యంత ఆధునికంగా కనిపిస్తున్న ఆ చర్చి గురించి నిర్వాహకులు వివరిస్తూ ఇది 200 సంవత్సరాల క్రితం నాటిదని, నాటి దైవ సేవకులు భద్రంగా నిర్మించారని, నాటి నుంచి తాము ఈ భవనాన్ని ఎప్పటిక ప్పుడు రక్షించుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అసలు భవనం నిర్మాణంలో ఎక్కడా మార్పులు, మరమ్మత్తులు చేయకుండా దానిపైనే ఆధునికంగా కనిపించేలా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ సందర్భంగా వారు చర్చి పురాతన ఫోటోలను చూపించారు. అందులో వంద సంవత్సరాల క్రితం నాటి దీపాల గుత్తి (శ్యాండ్లియర్) నేటికీ కొత్తగా కనిపిస్తుండడంతో ఆశ్చర్యపో యారు. అనంతరం నగరంలో తొలి మసీదుగా భావిస్తున్న మజ్జిద్ యే ఆజంను, బ్రాహ్మణవీధిలోని తొలి ఆలయంగా భావిస్తున్న ఆంజ నేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. నిర్వాహకులు దైవంతోపాటు ఆయా భవనాల నిర్వహణ పట్ల కూడా ఎంతో జాగరూకత వహిస్తుండడంతో ఆ కట్టడాలన్ని పటిష్టంగా నిలిచి ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటాక్ ప్రతినిధులు కొండూరు జనార్ధనరాజు, గౌరీశంకర్, రాఘవేంద్రవర్మ, కోటేశ్వర రావు ఈ భవనాల చిత్రాలను సేకరించి వివరాలను ఢిల్లీలోని ప్రధాన కార్యాల యానికి పంపనున్నట్లు చిన్నపరెడ్డి తెలిపారు

## అద్భుతంగా కొట్టాలలో ఆలయ నిర్మాణం

### 21న విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



రాజుపాళెం,మేజర్ న్యూస్: రాతి కట్టడంతో ఎంతో అద్భుతంగా కొట్టాల గ్రామంలో నిర్మించిన ఆలయ నిర్మాణం పూర్తయింది ప్రాచీన కట్టడాల శైలి తరహాలో ఈ ఆలయం కనిపిస్తుంది శు క్రవారం నుంచి ఆదివారం వరకు విగ్రహ ప్రతిష్టకు గ్రామ ప్రజలు ఏర్పాట్లు చేశారు శివ రామాలయాలు ఒకే చోట ఈ గ్రామంలో ఆలయ నిర్మాణం రూపు దిద్దుకుంది శుక్రవారం ఉద`యం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గంగా నయనం గణ పతి పూజ మంగళ హారతి అభిషేకాలు నిర్వహిస్తారు అదే రోజు సాయంత్రం అగ్ని ప్రతిష్ట దీక్ష హెూమం రాత్రి 9 గంటలకు కడప స్పందన డాన్స్ అకాడమీ వారిచే సాంస్కృతి కార్యక్రమాలు 20న శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నవగ్రహ చండి హెూమాలు రాత్రి 9 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అవార్డు పొందిన ప్రొద్దుటూరు వారిచే కోలాటం ప్రదర్శన 21న ఆదివారం శ్రీ మద్గణపతి, నందీశ్వర, నాగు లకట్ట, వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి, ఆది త్యాది నవగ్రహ ధ్వజ సహిత పార్వతీ కాశీ విశ్వేశ్వర స్వాముల విగ్రహప్రతిష్ట శ్రీ సీతారామ లక్ష్మణ హను మత్ ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రతిష్ట కుంభాబి. షేకం నిర్వహిస్తారు అదే రోజు సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ సీతారాముల, పార్వతీ పర మేశ్వ రుల కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు ఈ మూడు రోజులు పాటు అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ విగ్రహప్రతిష్ట కార్య క్రమానికి ప్రజలు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు

## ఇంటర్మీడియట్ ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానం

ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 18: ములకలచెరువు ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు ఆన్లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 22/05/2024, కావున 2023-24 సంవత్సరంతో పదవ తరగతి చదివి పరీక్ష వ్రాసిన అభ్యర్థులందరు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని https://apms.apcfss.in/ https://cse. ap. gov.in) కళాశాలలో కానీ ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించవలెనని ప్రిన్సిపల్ కవిత తెలిపారు. కళాశాల ఉచిత విద్య, విశాలమైన ల్యాబులు, లైబ్రరీ సౌకర్యాలు, బాలికలకు హాస్టల్ వసతి కలదని, ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం ఎంపిసి, బైపీసి, ఎంఈసి,సిఈసి గ్రూపులు, ఒక్కొక్క గ్రూపు కు 40 సీట్లు ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపకులనే మెరుగైన బోధన, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్లు - వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన తరగతులు ఉంటాయని, అందరు విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

**21న ఆదర్శ పాఠశాలలో ఆరవతరగతి ప్రవేశ పరీక్ష....**

ములకలచెరువు స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశము కొరకు ఏప్రిల్ 21 వ తేదీ ఆదివారం ఉదయం 10:00 గం? నుండి 12:00 గంటలు వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని కావున ఆరవతరగతి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఉదయం 8:30 గం?లకు పాఠశాలకు చేరుకోవాలని ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లు %https:// apms.apcfss.inf% స్టూడెంట్ లాగిన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష తెలుగు/ ఇంగ్లిషు మాధ్యమాల్లో రాయవచ్చని ప్రిన్సిపల్ కవిత తెలిపారు.

## కొత్తఇండ్లు పంచాయతీ వాలంటీర్ల రాజీనామాలు

### - వైకాపా అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తామని వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం,కొత్త ఇండ్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమారుడు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వాలంటీర్లు తమ పదవికి రాజీనామా చేశారు.ఈ మేరకు గురువారం ఎంపిడిఓకు రాజీనామా పత్రాలు అందజేశారు.అనంతరం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ మ్మదును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరిగే శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల గెలుపు కోసం సేవలు అందిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో సచివా లయం, వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి తమకు ప్రజల్లో సముచిత స్థానం కల్పించి సేవలు చేయడానికి అవకాశం కల్పించిన జగన్మోహన్ రెడ్డి పరిపా లన తిరిగి రాష్ట్రానికి ఎంతో అవసరం ఉందన్నారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో తాము స్వచ్ఛందంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి తిరుణాల



కలసపాడు. మేజర్ న్యూస్ . కలసపాడు మండలంలోని మహా నంది పల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి తిరుణాల మహెూత్స వం గురు వారం అత్యంత వైభవంగా జరిగింది తిరుణాల మహెూత్సవంలో కోలాటాలు భజనలు చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజలందరికీ ఉల్లాసాన్ని నింపాయి. వృషభ రాజులకు బండపందెం పోటీలను నిర్వహించారు గెలుపొందిన వాటికి బహు మతులు ఇవ్వడం జరిగింది. భక్తాలందరికీ బద్వేల్ మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ సాధన కార్యరంతు భోజన సౌకర్యం కల్పించారు. ఏటువంటి సంఘ టనలు జరగ కుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు చుట్టుపక్క గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## నేను ఎన్నటికి వైసీపీ అభిమానినే

### అంజుమన్ కమిటీ మాజీ ప్రెసిడెంట్

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ తాను ఎన్నటికి వైసీపీ అభిమానినే అని అంజుమన్ కమిటీ మాజీ ప్రెసిడెంట్ బొల్లవరం బాషా తెలిపారు. గురువారం ఆయన స్థానిక పాతబస్టాండ్‌లో మాట్లాడుతూ బుధవారం శ్రీనివాసనగర్ లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఎన్నికల ప్రచారం సంద ర్భంగా తనకు బలవంతంగా టిడిపి కండువా వేశారని, కానీ తనకు వైసీపీ ని వీడటం ఇష్టం లేదన్నారు. తాను అంజుమన్ కమిటీ అధ్యక్షుడిగా వున్న సమ యంలో అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేసిన సహాయం మరువలేని దన్నారు. తాను వైసీపీ లోనే కొనసాగుతానన్నారు.

## కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామాల పర్వం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మండలంలో వాలంటీర్ల రాజీనా మాల పర్వం కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం వేంపల్లి పంచాయతీ పరిధి లోని వాలంటీర్లు పంచాయతీ కార్యదర్శి సమక్షంలో రాజీనామాలు చేశారు. జమాల్ వలి, చందు, చిన్నబాబు, రెడ్డి బిందు, రెడ్డి భార్గవి, విజయలక్ష్మి, గౌతమీ,బిందు శ్రీ,చంద్ర కళ,కౌసల్య,రమేష్ నాయక్ తదితర వాలంటీర్లు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లు వ్యవస్థ తీసుకొచ్చి, సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించే గొప్ప కార్య క్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.తాము ప్రజా సేవ చేయడానికి వాలంటీర్ వృత్తిలోకి వచ్చామని, ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిం దన్నా రు. మళ్లీ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వాలం టీర్లుగా సేవలం దించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## సత్య ప్రసాదుకు సన్మానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసి యేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సత్యనారా యణ మెడికల్స్ సత్య ప్రసాదును మాల మహానాడు ఆధ్వర్యంలో సన్మానించారు.గురువారం స్థానిక పుంగనూరు రోడ్డులో గల సత్యనారాయణ మెడికల్స్ నందు సత్య ప్రసాదును గుండా మనోహర్,మల్లెల మోహన్, రమేష్, బి.మోహన్, శ్రీనివాసులు, చంద్రయ్య, మార్థమ్మతో కలిసి శాలువ, పూలమా లతో మాలమహానాడు జాతీయ నాయకులు యమల సుదర్శనం సన్మానిం చారు. ఈ సందర్భంగా యమలా సుదర్శనం మాట్లాడుతూ తిరుపతి లో జరి గిన సద్దా 2వ రాష్ట్ర కార్యవర్గ సమా వేశంలో మదనపల్లికి చెందిన సత్యనా రాయణ మెడికల్స్ సత్య ప్రసాద్ డిఫార్మసీ, రాష్ట్ర జాయింట్ సెక్రట రీగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసి యేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపించి వన్నెను తీసుకురావా లన్నారు. సద్దా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సత్య ప్రసాద్ మాట్లాడుతూ తనను సన్మానించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## షమ్మా సుల్తానా మృతికి సంతాపం



కడప వైవీ యూ మేజర్ న్యూస్: కన్నవారి హృదయాల్లో భారాన్ని నింపి వారి ఆశలను అడియాసలు చేసి అర్ధాంతరంగా తనువు చాలించే చర్యలు జీవితంలో ఎవ్వరు చేయకూడదని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్ విద్యార్థులకు ఉద్బోధిం చారు.యోగివేమన విశ్వవిద్యాల యం బయో టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్. షమ్మా సుల్తానా ఆకస్మిక మృతి పట్ల సంతాప కార్యక్రమాన్ని గురువారం విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ,కులసచివుల సచివులు ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది విద్యార్థిని షమ్మా సుల్తానా చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ సమస్య లకు చావే పరిష్కారం అయితే ఈ భూమిపై ఒక్కరు కూడా మిగిలేవారు కాదన్నారు. ఎన్నో ఆశలతో, బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తపిస్తారని అలాంటి వారిని జీవితాంతం శోకానికి గురి చేయడం పెద్దతప్పిదమన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు రేపు సమాజం లోకి వెళ్లి దిశా నిర్దేశం చేసే స్థాయి కలిగి ఉండాలే కానీ జీవితాన్ని అర్ధాంతరంగా ముగించుకుండేలా ఉండకూడదు అన్నారు. ఏ సమస్య ఉన్నా అధ్యాపకులకు, అధికారులకు తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు ఎవరో ఒకరికి తెలియజేస్తే పరిష్కారంలో భాగస్వామ్యం వహిస్తారన్నారు. తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చే ఇలాంటి తప్పిదం ఎవ్వరు చేయకూడదని , జీవితాన్ని చాలెంజిగా తీసుకొని ముందు కెళ్లాలన్నారు. కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జీవితం చాలా విలువైందని, ధైర్యంగా జీవించడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రధానాచార్యుల ఎస్ రఘు నాథరెడ్డి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు గల విద్యార్థిని అర్ధాంతరంగా తను చాలించడం విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరి మనసును కలిసి వేసిం దన్నారు. అనంతరం షమ్మా సుల్తానా ఆత్మ శాంతి కోసం విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, బోధ నేతల సిబ్బంది మౌనం పాటించారు. సంతాప సూచకంగా తరగతులను రద్దు చేశారు